# ప్రతిభా స్వరాలు

## పద్య కవితామాలిక



అష్టావధాని రాంభట్ల పార్వతీశ్వర శర్మ

ఇలువేలుపు శ్రీశ్రీశ్రీ పెంకమ్మ పేరంటాలు ఆశీస్సులతో

# ప్రతిభా స్వరాలు

## పద్య కవితామాలిక



రచన:

**'అష్టావధాని' రాంభట్ల పార్వతీశ్వర శర్మ**

ఎం.ఏ. తెలుగు.

(U. G. C. - Research Scholar)

సెల్ : 9247 85 95 80.

# ప్రతిభా స్వరాలు

పద్య కవితామాలిక.

'అష్టావధాని' రాంభట్ల పార్వతీశ్వర శర్మ.


ప్రథమ ముద్రణ : 15, డిశంబరు 2012 (మార్గశిర శుద్ధ విదియ)
కీ.శే. డా॥ రాంభట్ల వేంకటరావు, సూర్యకాంతమ్మ దంపతుల జయంతి.

ప్రతులు : 1,000.

ప్రకాశకులు : డా॥ రాంభట్ల వేంకటరావు మెమోరియల్ ట్రస్ట్, విశాఖపట్నం.


సర్వస్వామ్యాలు : రచయితవి


ముఖ చిత్రం : శ్రీ నేమాని గిరిధర్.

వెల : అమూల్యము



ప్రతులకు : 'అష్టావధాని' రాంభట్ల పార్వతీశ్వర శర్మ,
C/O. R . P. శర్మ, డోర్. నెం. 12 - 124,
సత్యానగర్, చినముషిడివాడ, విశాఖపట్నం - 531173.
సెల్ : + 91 9247 85 95 80, + 91 939 3122 394.
ఇ-మెయిల్ : harithasa_sarma@yahoo.co.in

# అంకితము



రథోద్ధతా వృత్తము॥ వేంకటేశ! సుకవిత్వదాయకా!
పంకజాక్ష! బుధ పారిజాతమా!
కింకరాళి గను కేశవా! హరీ!
అంకితంబు! కృతి నందుకొమ్మయా!

ఆచార్య సార్వభౌమ
**పేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి,**
ఎం.ఏ. పిహెచ్.డి(తె), ఎం.ఏ. పిహెచ్.డి (సం),
విశ్రాంతాచార్యులు, పూర్వాధ్యక్షులు,
తెలుగు విభాగం, ఆంధ్రా యూనివర్సిటీ.

శారదాపీఠమ్
46-15-35 దొండపర్తి
విశాఖపట్టణము – 530016.
ఫోను: 0891 -2541003; 94900 84217

తేది: 08 - 12 - 2012.

# ప్రియోక్తి

చిరంజీవి రాంభట్ల పార్వతీశ్వర శర్మ బాలకవి. ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నప్పటినుండీ వివిధఅంశాలపై ఆశువుగా పద్యాలను అల్లుతూ శ్రోతల్ని అలరింపజేస్తూ ఉండేవాడు. క్రమంగా పెరిగి పెద్దవాడై, ఆంధ్ర విశ్వకళాపరిషత్ – తెలుగు విభాగంలో ఎం.ఏ. చదివి వ్యుత్పన్నుడయ్యాడు. ప్రథమ శ్రేణిలో సముత్తీర్ణుడయ్యాడు. చిన్ననాటి నుండి అల్లుతున్న కవితలకి పుష్టిని చేకూరుస్తున్నాడు. పద్యరచన సరళము. సుందరము. హృద్యానవద్యము. సహృదయ హృదయంగమము. సర్వజన సుబోధకము.

తాను అప్పుడప్పుడు అవధానాలలో పూరించిన సమస్యాదికాల్ని, అలాగే అప్పుడప్పుడు పద్యాలలో రచించిన ప్రశంసాపత్రాల్ని ఈ నాడు ఒక గ్రంథంగా కూర్చి లోకానికి అందించడం పరమహర్షదాయకము.

" కలౌ వేంకట నాయకః " కలికాలంలో భక్తజనుల్ని ఆదుకుంటూ, అనేక విధాలుగా భక్తి తత్త్వానికి ఆలంబనంగా ఉంటున్న స్వామి శ్రీవేంకటేశ్వర స్వామి. ఆస్వామిని స్మరించగానే అందరికీ స్ఫురించేది ఆతని సుప్రభాతము.

శ్రీవేంకటేశ్వర సుప్రభాతము సంస్కృత శ్లోకనిబద్ధము. ఆ సుప్రభాతము ఆవిర్భవించిన అనంతరం కవిపుంగవులు అదే పద్ధతిలో యితర దేవతామూర్తులకు కూడా సుప్రభాతాన్ని రచించడం పరిపాటి అయింది. ఈ అష్టావధాని కూడా ఆ సుప్రభాతానికి బాగా ఆకృష్ణుడై తెలుగులో అదే వరుసను పద్యాలు రచించడం అభినందనీయం.

ఈ సుకృతి వేంకటేశ్వర స్వామికిచెందిన సుప్రభాత స్తోత్రంతో ఆరంభింపబడడం అత్యంత ముదావహము. ఈ మధురకవి చిరంజీవి పార్వతీశ్వర శర్మ సుప్రభాత రచనతో తన కవితాకృతికి శ్రీకారం చుట్టడం శుభోదర్కము. అచిర కాలంలోనే యింకా అనేక మధుర రచనలను లోకానికి అందించగలడని వర్ధిష్ణువుని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను. పాఠకులు ఈ పద్య రచన చదివి, ఆస్వాదించి తరింతురు గాక!

శుభమ్ భూయాత్

ఇట్లు
**వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి.**

# కదంబ మాలిక

"అష్టావధాని" రాంభట్ల పార్వతీశ్వర శర్మ ఆశు కవితలు, అభ్యాస రచనలు కలిపి కూర్చిన కదంబమాలిక ఈ రచన. ఇందులో "సుప్రభాతమ్" శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము. వాల్మీకి రామాయణంలో ఏనాడో విశ్వామిత్రుడు శ్రీరామచంద్రుడికి పాడిన (కౌసల్యా సుప్రజా రామా! అంటూ) సుప్రభాతం తదనంతర కాలంలో ఎందరికో స్ఫూర్తినిచ్చింది. సంస్కృతంలో ప్రతివాది భయంకర అణ్ణణ్ణాచార్యులు కూర్చిన వేంకటేశ్వర సుప్రభాతం – సుప్రభాతాలకెల్ల మార్గదర్శకం. ఆ సుప్రభాతం విని విని, పాడి పాడి – పార్వతీశ్వర శర్మ తెలుగులో వసంతతిలక వృత్తంలో సుప్రభాతమ్ అనే మకుటంతో 14 పద్యాలు వ్రాసాడు. భక్తి ప్రపత్తులతో సప్తగిరీశునికి మనసా వాచా – పాడిన ఈ సుప్రభాతములో వేంకటేశ్వర సప్రభాతములోని భావనలు కొన్ని వచ్చి చేరినా కవి ప్రతిభతో నవనవోన్మేషంగా దీన్ని కూర్చాడు అనవచ్చు. సంయుక్తాక్షరాలయిన ద్మ, ల్య లు ప్రాసాక్షరాలుగా గ్రహించి వ్రాసిన పద్యాలు అభ్యాస గుళికలు.

పోతన గారి ప్రహ్లాద చరిత్ర, తిక్కన గారి ద్రౌపది పరిదేవనము – అవధాని కలంలో కొత్త నడకలు నేర్చుకున్నాయి. "పోతనార్యు కృతినో నవ్యాకృతిందీర్చగా – దేవా కూర్పుము శక్తి యుక్తులనిధిన్ దీవించుమా బాలుడన్" అంటూ వినమ్రుడై విన్నవించాడు అవధాని. భావనా సౌకుమార్యంతో హిరణ్యకశిపుని సంభాషణ నడిపించిన విధానం కొత్తగా ఉంది. ఖండిక చివరిలో సర్వలఘు కందం అందంగా అమరింది.

ద్రౌపది పరిదేవనంలో పద్యాలు చదువుతూ ఉంటే తిక్కనగారి పద్యాలు ప్రత్యక్షమవడం విశేషం. తిక్కనమీద అవధానికి గల భక్తి పద్యంలో వచ్చి చేరిందా అనిపిస్తోంది. "వరమ్మునన్" అనగానే "వరమునఁ బుట్టితిన్" అన్న పద్యం, "ద్రోవది క్రొమ్ముడి విడిచియు", "ఈ వేణిం దన చేత" అనే పద్యాలు "ఇవి దుస్సేను" అనే పద్యాన్ని తలపించకమానవు. అయితే తిక్కనని చదవని పాఠకులకు ఇవి చిక్కని చక్కని పద్యాలే.

ఇక సమస్యలు, దత్తపదులు అవధానాల్లో పూరించినవి. అన్నీ చారుచమత్కారులే అయినా – వేప, చింత, మామిడి, పనస – ఆ అర్థాలు లేకుండా పొందిన పూరణం, సమస్యల్లో తల్లిమాటవినుట తప్పుగాదె? అనేవి సకలామోదాన్ని పొందేవిగా ఉన్నాయి.

ఆశుపద్యాల్లో స్తుతులు, స్మృతులు, పోటీలో బహుమతిపొందిన పద్యాలు, ఆయా వస్తువులపై చెప్పిన పద్యాలు – శ్రీనాథుని ధోరణిలోనూ, ప్రబంధశైలిలోనూ ఉండి అవధాని పద్యరచనా విన్యాసాన్ని ప్రదర్శిస్తున్నాయి.

అవధానాలతోపాటు చి॥ శర్మ పద్యాలలో కూర్చిన పద్యసన్మాన పత్రావళిని కూడా ఇందులో చేర్చడం ముదావహం. అవధాని తన పద్యాలను అటూ, ఇటూ పోకుండా జాగ్రత్త చేసి, ఒక పుస్తకరూపంలో ప్రచురిస్తునందుకు అభినందిస్తున్నాను. అవధాని పద్యరచనలో సాధిస్తున్న నేర్పుని, అవధానిగా ఎదుగుతున్న విధానాన్ని, క్రమ వికాసాన్ని ఈ రచన ప్రదర్శిస్తున్నది. అవధాని ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆశీస్సులందిస్తూ...

**- మలయవాసిని**

విశ్రాంతాచార్య, తెలుగు విభాగం, ఆంధ్రా యూనివర్సిటీ.

# అభినందన

– అవధాన రాజహంస
కోట వేంకట లక్ష్మీ నరసింహం.

వయసున చిన్నవాడైనా విద్యలోను, జ్ఞానంలోను, పెద్దవాడైన శ్రీయుత రాంభట్ల పార్వతీశ్వర శర్మ అవధాన రంగంలో అడుగుపెట్టి అంతలోనే అందరి హృదయాలలో ఆప్త భావాన్ని సంపాదించుకోవడం, అందరిని ఆనందపరవశులను చేయడం ఆ సరస్వతి కరుణకు నిదర్శనం.

కొన్ని అవధానాలలో పద్యాలను,ఒక సుప్రభాతాన్ని,ఒండు రెండు ఖండికలను ఒక పొత్తంగా తేవాలనుకోవడం మంచి ఆలోచన.

వీరిపద్యాలను చూచాను. అవధానాలను అలవోకగా చేయడమే కాదు. అద్భుతమైన ఉద్గ్రంథాలను సంతరించగలరనే విశ్వాసం నాకు ఏర్పడింది. పోతన భాగవాతాన్ని, తిక్కన భారతాన్ని, వేంకటేశ్వర సుప్రభాతాన్ని ఈ వయసులో తిరిగి వ్రాయాలనే ప్రయత్నం చేయడానికి ఎంత ఆత్మస్థైర్యం కావాలి!

సుప్రభాతంలో 'వేదాపహారజిత!', 'హిరణ్యా నయనాంతక!' వంటి ప్రయోగాలు ఈకవి గొప్పదనాన్ని చాటుతున్నాయి. 8వపద్యం పూర్తి సంస్కృత శ్లోకమే. అందున్న "కాళాశనాశ్వగమ!" ప్రయోగం కవిఆలోచనలో లోతును తెలుపుతోంది. 9వపద్యం ధారాశుద్ధిగా సాగింది. 'ద్విదారా' విచిత్రమైన విశేష ప్రయోగం.

ముందు సమస్యాపూరణ విభాగాన్ని చూద్దాం. కపిని వరించి అనే సమస్యకు పూర్వపు పోకడను దాటి క్రమాలన్కారంలో పూరించడం నవ్యత, ఐదది ఏడగు సెత్తరుంగునన్? అన్న ప్రశ్నతో రెంటిని కూర్పగా వలెన్ అనే సమాధానం రాబట్టటం కవి తెలివికి అద్దం పడుతోంది.

వేసవి శైత్యానికి ఊటికి తీసుకొని వెళ్ళడం ఎంతహాయి! దత్తపదిలో మానము – సమానమై, మోహన రాగాన్ని ఆలపిస్తూ ద్రౌపది వివాహానికి విందు భోజనం పెట్టినట్లే ఉంది.

మాడుగులలో జరిగిన అవధానంలో ఇచ్చిన దత్తపదిలో కాజల్ – మాలికా జలజంగా, తమన్నా– అంత మన్మాథుడుగా మారి మెరుపులు కురిపించాయి.

మాడ వీధులను –మౌనిముఖ్యుల హృద్వనమ్ములుగా చేసిన భావన హృద్యంగా ఉంది. ప్రహ్లాదుణ్ణి ఉద్యోగపు విభవంబది తెలుపుమయ్య! అనడం ఇంచుమించు పోతన సన్నిధికి చేరినట్లు తోస్తుంది. పరిదేవనంలో ఈ వేణిన్ చేత అనే పద్యం ప్రబంధ పద్యంలా నడిచింది.

ఈ పద్యాలూ, ఖండికలు మహాప్రబంధాలకు బీజాల వలె ఉన్నాయనడం అతిశయోక్తి మాత్రం కాదు. భావిలో వీరి నుండి మంచి పద్య ప్రబంధాలు రావాలని ఆశిద్దాం.

వరమై, సుందరమై, సుభావయుతమై, వర్ధిల్లి నీహృద్యమౌ
సరసానంద సుబోధకాన్విత వచస్సామగ్రి వేయింతలై
ధరలో పండితులెల్ల మెచ్చుకొనగా! ధన్యమ్ముగా పార్వతీ
శ్వర శర్మా! భవదీయ సత్కృతులు విశ్వమ్మందు వ్యాపించుతన్!

అభినందనలతో..
**కోట వేంకట లక్ష్మీ నరసింహం.**

03 - 12 - 2012,
తణుకు.

# ఆశీస్సులు

ఈ గ్రంథకర్త చి॥ రాంభట్ల పార్వతీశ్వర శర్మ నా పౌత్రుడు. ఈ చిరంజీవి చాల చిన్నవయస్సు నుండి తెలుగు భాషమీద ముఖ్యంగా సాహిత్యపరమైన గేయాలు మొదలైన వాటిపై ఉత్సుకత ప్రదర్శిస్తూ ఉండడం నేను గమనించి ఆదిశగా వీనికి ప్రోత్సాహం అందించడం ప్రారంభించాను. చిత్రంగా ఈ చిరంజీవికి మత్తకోకిల వృత్త ఛందస్సు పట్టుబడి, ఏ భావాన్నైనా ఆ చందస్సులో రాయడం అలవడింది. ఆకాశవాణి, దూరదర్శన్ సప్తగిరి ఛానళ్ళలో ప్రసారమయ్యే దత్తపదులు మత్తకోకిలవృత్తంలో పూర్తిచేస్తుండేవాడు.

నేను అవధాన సభలకు వెళ్ళేటపుడు వీనిని తప్పని సరిగా తీసుకుని వెళుతూ ఉండడం చేత అవధాన విద్యమీద మక్కువ పెరిగింది. అలా అవధానాలలో దత్తపది పృచ్ఛకుడిగా వేదికలెక్కడం ప్రారంభించి, ఒకనాడు తానే అవధానం చేస్తానని నాతో ప్రస్తావించగా, నేనా దిశగా ప్రోత్సహించి నాకు తెలిసిన మెళకువలను బోధించి సాధన చేయించాను. నేనే కాకుండా మా కుటుంబంలో ఇంచుమించు అందరికీ తెలుగు సాహిత్యం పట్ల అభిమానం ఎంతో కొంత అభినివేశం ఉండడం చేత మేమందరమూ అన్ని విధాల ఉత్సాహపరచడం చేత తన సాధన, పట్టుదల చేతను అవధానిగా వేదికలెక్కి పెద్దలు, పండితుల ఆశీర్వాదాలు, ప్రోత్సాహం పొందుతూ ఈ నాటికి ఇరవై తొమ్మిది అష్టావధానాలు చేసి ఒక పద్యకావ్యాన్ని ( మానాన్నగారి జీవిత సంగ్రహం) లఘు కావ్యంగా ప్రకటించేడు. ఈ చిరంజీవి అయిన నా పౌత్రుని ఆయురారోగ్యైశ్వర్యాలతో, పుత్రపౌత్రాభివృద్ధిగా వర్ధిల్లమని ఆశీర్వదిస్తున్నాను.

**- రాంభట్ల పార్వతీశ్వర శర్మ (సీనియర్)**

# మదుక్తి

శ్రీ వేంకటేశ్వర స్వామి సుప్రభాతము ఒక్క శనివారమే కాదు – మా ఇంట్లో ప్రతిరోజూ ప్రాతఃకాలంలో వినిపిస్తూనే ఉంటుంది. అది వింటూ, మననం చేసుకుంటూ, ఆసక్తితో సవ్యాఖ్యానంతో చదువుకుని హృదయస్థం చేసుకున్నాను. ఇది ఏడేళ్ళ కిందటిమాట. పద్య రచనాభ్యాసంలో భాగంగా మదిలోమెదిలే ప్రతి భావననూ గణబద్ధం చేస్తూ, ఊహారచన నుండి వ్యూహ రచన వైపు దృష్టి సారించి స్వేచ్ఛా ప్రాతిపదికన సుప్రభాత రచన గావించాను.

డిగ్రీ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో పాఠ్యాంశాలుగా భారత, భాగవతాల నుండి ద్రౌపది పరివేదన, ప్రహ్లాద చరిత్రలలో కొన్ని పద్యాలు ఉండేవి. పద్యప్రక్రియ అంటే ఉన్న మక్కువ వల్ల ఆయా పద్యాలన్నీ కంఠస్థమయ్యాయి. పరీక్షాప్రాయకంగా మాత్రమే కాకుండా... ధారాశుద్ధిని పెంపొందించుకోవడానికి నిరీక్షిస్తున్న నాకు ఆ మహాకవుల పద్యాలు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. తద్వారా తిక్కన, పోతనలంటే ఎనలేని అభిమానం నాలో నిండాయి. కేవల భాగవత, భారతాలేకాకుండా.. పోతనపేరుతో వ్యవహారంలో ఉన్న నారయణ శతకం, తిక్కన గారి నిర్వచనోత్తర రామాయణం సేకరించి (అంతర్జాల సహాయంతో) చదివి తృప్తుడనయ్యాను. తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే వీరి పద్యాలను పునస్సం చేసుకొంటున్నప్పుడల్లా పూర్వోక్త భావనే – పద, ఛందో వైవిధ్యాలతో నా హృదయఫలకం మీద రూపు దిద్దుకోవడం గమనించి, పద్య విద్యకు, అవధాన విద్యకూ గురువయిన మా తాతగారికి వినిపిస్తూ... అప్పుడప్పుడు గ్రంథస్థం చేస్తూ వచ్చాను. ఆనాటి అనుకరణ పద్యాలే నేడీ గ్రంథంలోని ద్రౌపది పరివేదన, ప్రహ్లాద చరిత్ర పద్యఖండికలు.

శృంగవరపు కోటలో జూన్, ఒకటో తేది, రెండువేల అయిదవ సంవత్సరంలో శ్రీశ్రీశ్రీ దార గంగమ్మ అమ్మవారి ఆలయంలో హనుమద్విగ్రహ ప్రతిష్టాపనోత్సవం జరిగింది. విగ్రహదాత మా మాతామహి సత్యవతమ్మ గారు. ఆ సందర్భంగానే నా మొదటి అష్టావధానం ఏర్పాటు చేయబడింది. మా పెద తాతగారు - దహరానందనాథ శ్రీ రాంభట్ల వేంకట సోమయాజులు గారు ఆ అవధానానికి అధ్యక్షులుగా వ్యవహరించారు. బంధువుల నడుమ సంపూర్ణమైందా అవధానం. అపుడు నాకు పదహారేళ్ళు.

జూలై, ఇరవయి ఒకటో తేది, రెండువేల అయిదవ సంవత్సరంలో ఏర్పాటయింది నా రెండో అవధానం. ఆచార్య సార్వభౌములు వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి గారు అవధాన సంచాలకులు సభాధ్యక్షులు ఆచార్య మలయవాసిని గారు. ఈ అవధానంతో నాకు మరింత ఆత్మస్థైర్యం చేకూరింది. తదుపరి అనేక చోట్ల అవధానాలు చేస్తూ ఇప్పటి వరకు ఇరవయి తొమ్మిది అవధానాలు ఆ జగదంబ కృప వల్ల చేయగలిగాను. ఆ అవధానాలు ఇతర పద్యాలు ఇలా పుస్తక రూపంలో రావడం నా భాగ్యంగా భావిస్తున్నాను.

అడిగిన వెంటనే ఆశీస్సులందించిన మార్గదర్శకులు, గురుతుల్యులు శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి గారికి, మలయవాసిని గారికి వేవేల నతులు.

సుబ్రహ్మణ్య వరేణ్యా!
అబ్రంబగు వేదులాన్వయాంబుధి సోమా!
లేబ్రాయపుటవధానిని
వే బ్రోవుము శాస్త్రి వర్య! వేవేల నతుల్!!

శారదా దేవి సౌజన్య సార సహిత!
సకల సాహిత్య పాండిత్య సాంధ్ర దుహిత!
మహతి నాదంబు వంటిదౌ మమత మీర!
కోపతాపాలకు నహిత కోలపెన్ను!!

చక్కని విమర్శనా దృక్పథంతో అభినందనను అందించిన అవధాన రాజహంస – శ్రీ కోట వేంకట లక్ష్మీనరసింహ కవి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రశంసావాణిని ప్రచురణకై అందించిన మహా సహస్రవధాన, శతావధాన, అష్టావధాన ఉపాసకులయిన నా శ్రేయోభిలాషులకు ప్రత్యేకాభివాదములు.

పుస్తక రూపంలో ఈ పద్య సరస్వతి వెలుగు చూడడానికి స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం అందజేసిన శ్రీమతి & శ్రీ కన్నెపల్లి వరలక్ష్మి , కుమారస్వామి గారలకూ, శ్రీ కోట మల్లికార్జున్ గారికి నా నమస్సులు.

ఇక ఈ పుస్తకం రూపు దాల్చడానికి అహోరాత్రములు శ్రమించి అనతి కాలంలోనే చక్కగా – కంప్యూటరులో నా భావాలకు అక్షరాకృతినిచ్చిన సోదరి ఉషాప్రియదర్శిని, సోదరుడు వేంకటరాయ శర్మలకూ, మేనమామ పుత్రుడు చి॥ చింతా వేంకట రమణకు అభివందనములు. ఆకర్షణీయమైన ముఖచిత్రాన్ని అందించిన శ్రీ సేమాని గిరిధర్ (బావగారు) గారికి ధన్యవాదములు.

ప్రథమ పుస్తకం “శ్రీరాంభట్ల వేంకటీయము” వలెనే ఈ రచన కూడా అందరి మన్ననలందగలని ఆశిస్తున్నాను. ఈ కృతికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారందరికీ నా కృతజ్ఞతలు.

– **రాంభట్ల పార్వతీశ్వర శర్మ.**

# ప్రతిభా స్వరాలు

## పద్య కవితా మాలిక

### ఇందులో...

- సుప్రభాతమ్
- ప్రహ్లాద చరిత్ర
- ద్రౌపది పరిదేవనము
- అవధాన పద్య మంజరి
- సమస్యలు - దత్తపదులు
- ఆశువులు
- పద్య సన్మాన పత్రావళి
- ప్రశంసా పద్యములు

# శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమ్

వసంతతిలకవృత్తము॥

1. కౌసల్యా నందన! వికర్తనుడుద్భవింపన్
ఆసన్నమయ్యె సమయమ్ము ధరాధినాథా!
మా సేవలన్ గొనగ మాధవ! మేలుకోవే!
ధీసార! హే పశుపతి ప్రియ ! సుప్రభాతమ్!

2. వ. తి॥ శ్రీ రామ నామము భజింపననంత భక్తిన్
చేరంగ తథ్యము సుశీలుడు మోక్షకాంతన్!
శ్రీ రామ రూప ! సరసీరుహ రమ్య వక్షా!
నారాయణా! దురిత నాశక! సుప్రభాతమ్!

3. వ. తి॥ చంద్రాననాఖ్యా! నృప చంద్రమ! రామ చంద్రా!
ఇంద్రాది ముఖ్య త్రిదివేశ సుపూజితాంగా!
సాంద్రాబ్ద కమ్ర తను చారు యశోధరా! మౌ
నీంద్రాది భక్తహృదయేశ్వర! సుప్రభాతమ్!

4. వ. తి॥ క్షీరాబ్ధులై విరులు జేయు సుధాభిషేకం
బారామ వృక్షముల మారుత దివ్య ధూపం
బారాధనమ్ముగ ఖలారి గ్రహింపుమయ్యా!
నారాయణా! దురిత నాశక !సుప్రభాతమ్!

5. వ. తి॥ కీరాది పత్రి రవ కీర్ణ విశిష్ట నాదం
బో రాజ రాజ ! నర పుంగవ ! సన్నుతింపం
దీరెన్ ముదాన జగదీశ్వర! మేలుకోవే!
నారాయణా ! భవ వినాశక! సుప్రభాతమ్!

6. వ. తి॥ వేదాపహారజిత! వేధపితా! మహాత్మా!
భూదారమై పుడమి పోడిమి గాచితీవే!
నాథా! హిరణ్య నయనాంతక! కూర్మ రూపా!
హే దేవ దేవ! జగదీశ్వర ! సుప్రభాతమ్!

7. వ. తి॥ పద్మాప్త కోటి సమ భాసుర! దివ్య తేజా!
పద్మోద్భవాది నిజ భక్త కులైక రక్షా!
పద్మాయతాక్ష! గుణభద్ర! పయోజనాభా!
పద్మావతీశ! భువి పాలక ! సుప్రభాతమ్!

8. వ. తి॥ కాళీయ మర్దన ! సగంధ సురేంద్ర! వంద్యా!
కాళాశనాశ్వగమ! కాంచన భూషితాంగా!
కాళింది సద్వినుత! గాన విలోల! మాయా
కేళీ వినోద! హరి! కేశవ! సుప్రభాతమ్!

9. వ. తి॥ ఆరాధనమ్మున దయాబ్ధి! సతమ్మునెంతున్!
శౌరీ! మరాళనిభ చారు విశుద్ధకీర్తిన్ –
వారాశి యట్లు నిజభక్త గణమ్ము కీవే!
నారాయణా! కలుష నాశక! సుప్రభాతమ్!!

10. వ. తి॥ బల్యంత దక్ష ! శుభ వామన రూప! పృథ్వీ
కల్యాణ కారక! మఖాంతక మిత్ర! దివ్యాZ
హల్యావనోన్నత పదాన్విత రాఘువా! కౌ
సల్యాత్మజా విబుధ సన్నుత సుప్రభాతమ్!!

11. వ. తి॥ దారా వియోగమున ధాత్రి రమా యటంచున్
చేరెన్ వికుంఠమన శ్రేష్ఠ వరాహ భూమిన్!
సూర గ్రహాళి నుత శోభిత! శ్రీనివాసా!
నారాయణా ! భవ వినాశక!సుప్రభాతమ్!!

12. వ. తి॥ క్రోడాఖ్యుజెంత గొని క్షోణి ముదోకసంబున్
క్రీడాచలమ్ము న సురేశ్వర! కొల్వుదీరెన్.
ఏడేడు లోకముల నేలెడు వేంకటేశా!
పేడంగ బల్కెడు త్రివిక్రమ!సుప్రభాతమ్!

13. వ. తి॥ ఝుంకార మాలికల షట్పదకోటి చేరెన్
కైంకర్యమున్నెరప కచ్ఛప దివ్య రూపా!
పంకేరుహాక్ష!ఫణి వల్లభ శాయి! సర్వాZ
హంకారనాశ! దనుజాంతక! సుప్రభాతమ్!

14. వ. తి॥ అంగారకాక్షు శర! హార ధరా! ద్విదారా!
శృంగార శేఖర! విశేష యశోనిధానా!
మంగాపతీ! సకలమంగళ దాయకాఖ్యా!
గంగార్చితా! కలియుగాధిప! సుప్రభాతమ్!

# ప్రహ్లాద చరిత్ర

ప్రార్థన:

ఏనెంతున్ మది సాహసించి సుమతిన్ హేమాంబరుండంచు, నా
మౌని వ్రాతము ప్రస్తుతించుముని,శ్రీమద్భారతామ్నాయమున్,
నానా గ్రంథపురాణ దివ్య రచనా నైపుణ్యునిన్! దక్షతన్
జ్ఞానీంద్రుండగు వ్యాసమూర్తి నిదె మత్కార్యమ్ము సిద్ధింపగన్!

శ్రీవిఘ్నేశ మదీయ కావ్యరచనన్ శ్రీ తుల్యమౌనట్లుగా
నీవే సర్వము! భావజాలమెద సంధిల్లంగ వే బ్రోవుమా
నా వాక్యంబుల పోతనార్యుకృతినోనవ్యాకృతిన్ దీర్చగా
దేవా కూర్చుము శక్తి యుక్తులనిధిన్ దీవించుమా బాలుడన్!

మౌని ముఖ్యుల హృద్వనమ్ములె మాడ వీథుల రీతిగన్
శ్రీనివాస చరించెదీవను చింతనన్ సతతంబు నా
మానసంబున నీదు నామమె మాటిమాటికి నెంతు, నన్
కానవయ్య భజింపనుంటిని కావ్యమందున నిన్నికన్!!

## కథా ప్రారంభము:

విద్యా హీనుడు జూడ నజ్ఞుడగుగా, వీక్షింపగా సద్గతిన్
విద్యాభ్యాసముతో వివేక మలరున్, విజ్ఞాన సంపత్తికిన్
విద్యన్ నేర్వ జనాళికిన్ వలయు, నే వేవేగ నార్యుల్ కడన్
విద్యాబోధన నీకు గూర్తు, గనుమా విఖ్యాతశాస్త్రంబులన్!

అని రాక్షస గురు సుతులగు
ఘన చండామర్క వరుల కవఁ బిల్చి సభన్
పెను సత్కారము జేసియు
వినయమునన్ పల్కె దైత్యవిభుడిట్లనుచున్!

అంధకారమునుండె, బల్కడె, అందు నాదుప్రతాప స
ద్గంధమింతయు లేదు వీనికి, కావుడీ దయ, మీరు హ్రు
ద్బంధువుల్ ! కరుణా సముద్రులు! పాఠ్యయోగ్యములట్టి,ను
ద్గ్రంథముల్ గొని నీతి పూర్ణునిగా నొనర్పుడి బాలకున్!

అనిపల్కి గురుల ప్రహ్లా
దుని గూర్చియు దనుజ రాజు తోడ్కొని పొండో
యన, వారలు నా బాలుని
గొని చని, తత్ప్రయ సుతులగొందరిగూర్చెన్!

శుక్ర కుమారకులిద్దరు
సక్రమముగ జెప్పుచుండ శాస్త్రార్థంబుల్
వక్రింపని హరి భక్తిని
చక్రిని మది తలచి సుతుడు చదువగ సాగెన్!

గురులెట్లుగ బోధించిన
హరి భక్తుండటులెచదువు! నట్లిట్లనుచున్ –
తెరదీయుడు వాదములకు!
పరిణతి పొందిన మనమున ప్రజ్ఞానిధియై!

కొంత కాలమిట్టులేగ కూర్చు పుత్ర చింతనన్
స్వాంతమందుబుట్టె నొక్క శంక దానవేంద్రు! డా
భ్రాంతుడేమి గ్రంథ, శాస్త్రపారముల్ పఠించె? రా
వింతు, చూతు సారమంచు పే దలంచె నొప్పుగన్!

మోదమునన్ సుతుడగు – ప్ర
హ్లాదుని పిలువంగ భటులకానతి నిచ్చెన్!
ఆదేశమెంచి బాలుని
సౌధమునకు వెంట దెచ్చె చారులు త్వరగన్!

హిరణ్యకశిపుడిట్లు ప్రహ్లాదుని ప్రశ్నించుచుండె.

ప్రభువులకు వలయు నట్టివి
“ప్రభుమంత్రోత్సాహముల”ను బలములు! కన త
న్నిభమే నీ యుద్యోగపు
విభవంబ? ది తెలుపుమయ్య విసెద నటంచున్!

సుతుని చేరజీరి – సోత్కంఠుడై, వాని
జ్ఞానమెన్న దలచె మానసమున!
అంక పీఠిజేర్చి ఆనంద, వాత్సల్య
పూర్ణుడగుచు దైత్యముఖ్యుడంత!

ప్రతిదిన సంతోషంబులు
నతి దుఃఖ వినాశకంబులాత్మజు పల్కుల్!
పితరుల కర్ణాభరణము
లతిశ్రావ్యములనుచు బల్కె నసురేంద్రుడటన్!

ఘన పుత్రా! నీ కెయ్యది
కన భద్రంబన !హిరణ్యాకశిపుని యెడ, నం
దను డత్యంత వినయముం
దనరారగ పల్కెనిట్లు ధర్మంబొప్పన్!!

జీవులు తిమిరమున బడక
శ్రీ విష్ణుడు సర్వమంచు చిత్తము నందున్
భావించి – విభేదాల్విడి
జీవించుట మేలు "కాన" జేరియు జనకా!!

ఈరీతిగ పలుకంగ – కు
మారుండా హరిని గూర్చి మైమరచుచు – నా
నారాయణు నుతికి, నిశా
చరాగ్రణియు బల్కె నిట్లు చక్కగ నగుచున్!

ఆటలాడుకొనుచు తోటి వారల గూడి
యెటుల వారుబల్క నటులె పల్కు!
అట్టి విధగ నెవరుబట్టించిరో యేమొ?
బాలకునకును బర పక్షములను!!

హిరణ్యకశిపుడు పెట్టిన బాధలు:

నిసుగని తలపక తనయుని
యుసురుగొనగ కనక కశిపుడొడబడి – కరిచే
కసిమసగు తరిని “హరి” యన
పసియొడలుడుగదుగ యిలను పలుయిడుములకున్!!

# ద్రౌపది పరిదేవనము

ఆ ధర్మజు పలుకులు విని,
యాధారంబయిన చక్రి యానతి తోడన్
దీధితహైన్యోక్తుల నసె
బాధాపరితప్త చిత్త – పాంచాలి పెసన్

అలనాడంతలుఁ జేసి, రాజ్యమును మాయాద్యూతముంగెల్చి, మ
మ్మిలు విడంగను త్రోసి, సంజయుని వారీరీతిగాఁ బంపినన్
కలిగెం దోషము ధర్మనందను మదిం; కౌరవ్య రాజ్యాధిపుం
డిలనైదూళ్ళను భ్రాతలేవురకుఁ దానీయంగఁ గాంక్షించునే??

అదియుంనుంగాక..!

అంగబలమ్ముఁ గల్గెనని యా కురురాజు జయమ్మునెంచె, ను
త్తుంగ యశః ప్రదోక్తులను ధూర్తసుయోధనుడెంచునొక్కొ? య
బ్భంగిని విఱ్ఱవిగినను పాండుసుపుత్రులు రోషచిత్తులై
సంగరమెంతురో? పరుల ఁజాలక కానలనుండ బోదురో?

అని, విచార వదనముతో..

వరమ్మునన్ భవమ్మునొంది, పాండురాజ కోడలై
వరించి తేవురిన్ త్రిలోకవంద్యులైన భర్తలన్,
భరమ్ము మోసి గంటి నేనపార నీతివిక్రమ
స్థిరుల్ మదీయ పుత్రులన్ విశేష కీర్తి గాంచితిన్!!

అంతియె కాదు..

కనగ నా సుభద్రాదేవికంటె నెపుడుఁ
బ్రియముఁదోపగ నన్ను భావింతు వీవు
వేణుమాధవ! యట్టి నన్ వేణిఁ బట్టి
సభకు నీడ్చెను దుష్టదుశ్శాసనుండు!!

నిరాశ్రయమ్మునొందితేను నిండుకొల్వునందునన్
పరాక్రమోపమానులైన భర్తలేవురుండగా
నెరుంగవే మురారినీవు నృత్యమన్న రీతిగాన్
ధరాధినాధులెందరో ముదమ్ము తోడ గాంచిరే!!

అన్నా! శ్రీ కృష్ణా.. ఆ సమయాన..

వసనము మ్రుచ్చిలు చుండగ
నసహాయ స్థితిని యున్న అంగననై, మా
నసమున తలుచుచు పరిపరి
వసుదేవసుపుత్ర! నిన్ను ప్రార్థించితినే!!

పరాభవమ్ముఁ బొందుచుండ పంకజాక్ష నమ్మి – నిన్
హరీ హరీ హరీ యటంచు నార్తితోడఁబిల్వగా
ధరింపనిచ్చితీవెగా సధైర్య, వస్త్ర సంపదల్!
మురారి! హే కృపాబ్ధి! కృష్ణమూర్తి! దీన బాంధవా!!

–అని విలపించుచు..

ద్రోవది క్రొమ్ముడి విడిచియుఁ
దా వలచేతన్ వహించి, తద్వేణికలన్
గోవిందుని ముందటనిడి
ఆవేశ విషాదరోషమమరగఁ బలికెన్!!

ఈ వేణిన్ తనచేత ఁబట్టి సభలోనీడ్చెన్ దయాహీనుడై
భావింపంగను దుస్ససేనుడకటా! ప్రాంచద్రణక్షోణిలో
గావింపన్ వలె, తత్కరమ్ముఁ జెదరంగాజూచి, తత్కాయమున్
వే వేగంబున తున్కలై రుధిరమీ వేణిం బడన్ శాంతియౌ!!

# అవధాన పద్య మంజరి

## ప్రార్థన:

అజహరి రుద్రాదులకున్
భజన సులభుడైన వేల్పు వరదాయకునిన్
గజవక్త్రు సంస్మరింతును
నిజ భక్తిన్ సర్వకార్య నిర్విఘ్నతకున్

వరవీణా మృదుపాణి! నీ చరణ సేవా భాగ్యమే గోరుదున్!
ధరలో నే కవి కైత చెప్పుటకు నీ దాక్షిణ్యమే దిక్కగున్!
స్వరమై నీ పెద నిల్చినన్ ! గళము తా పల్కున్ గదా శారదా!
స్థిరమోదంబిడి బ్రోచి ! నా ప్రతిభ నుద్దీపింపగా చేయుమా!

వాణీ నీ దయ లేని నాడు జగతిన్ వాక్సూనముల్ విచ్చునే
వీణా పాణి వినోద నాద చయ సంవిత్సంపదాశ్రేణి గీ
ర్వాణీ మ్రొక్కెద సర్వ శాస్త్ర జననీ వాగ్దాయినీ బ్రోచి బ్ర
హ్మాణీ పల్కుల రాణి సంతతము జిహ్వాగ్రమ్మునన్నిల్వుమా!!

వాణికి, నాది నీరజ భవాంచిత రాజ్ఞికి, స్తుత్య నిత్య గీ
ర్వాణ సమాన మానధన పండితషండ రసజ్ఞ సంవృత
శ్రేణికి, ధాత్రు మానస వశీకరణాద్భుత కాచ్ఛపేయ ని
క్వాణ వినోదికిన్, కమల పావన పీఠికి నంజలించెదన్

పంచ ముఖంబులన్వెలసి భక్తుల బ్రోచెడు వేదమాత నీ
పంచేను చేరి వేడెదను పాదములన్ విడనింక దేవి నే
నెంచితి నీవ దైవముగ నేమని చెప్పుదు నీదు శక్తి రా
యంచయె వాహనమ్ముగ మదార్తిని దీర్చు మదంబరో నతుల్!

కలనైనన్ నిను మరువక
తలతుము రాంభట్ల వంశ దైవమ! సతమున్
నిలకడతో మము గాంచెడి
యిలువేలుపు వేంకమాంబ నెద ప్రార్థింతున్!!

రాంభట్లాన్వయ కీర్తి కేతనమునాన్ రాజిల్లె ముత్తాత, మా
కంభోజాక్షుని భంగి, సద్యశము దా నార్జించె, తద్భిక్షగా
నంభోజాసను భామినిం గొలువ శక్త్యాసక్తి నా కబ్బెనే
సంభావింతును వేంకటార్యుని మదిన్! సత్యమ్ము! నిత్యమ్ముగా!!

తేది: 01-06-2005.

శ్రీ విఘ్నేశ్వర, హనుమద్విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా శ్రీశ్రీశ్రీ ధార గంగమ్మ ఆలయ ప్రాంగణము. శృంగవరపు కోట.

**ప్రథమావధానము**

సమస్య:
ఫలములగొమ్ము పోవునిక పైత్యము పైద్యములేల విప్రుడా!

పూరణ:
నిలకడయైన పైద్యమట నిక్కము కుప్పిలి గ్రామమందునన్
కలకల నవ్వగా జ్వరము కానగరాదిక రోగిచెంతనే!
ఫలమగు స్పర్శయౌనదియు పావన వేంకటరావుగారి దా
"ఫలము"లగొమ్ము-పోవునిక పైత్యము! పైద్యములేల విప్రుడా

దత్తపది:
ఆట, పాట, వేట, తోట- చిన్ని కృష్ణుని చేష్టలు.

పూరణ:
ఆటలాడుచు గోకుల మందు పెరిగె
తోటలో జంట మద్దుల త్రోసివేసె
ధేనుకాసురుని వేటాడి త్రెళ్ళజేసె,
పాటవంబున నగమును పైకి లేపె!

వర్ణన :

మొదటిదైన అష్టావధానంలో అవధాని స్పందన.

పూరణ :

భయములేదు నాకు భగవంతు కృపయుండ!
చేయగలను నేను స్థిరముగాను!
జయము కూర్పగలదు జననియే కరుణతో!
ఫలము దక్కునాకు కలయుగాదు!!

నిషిద్ధాక్షరి : శ్రీ ఆంజనేయ స్తుతి (కందములో)

పూరణ :

శ్రీధీర విప్రహనుమా!
నీదౌ శుభమూర్తినేను నిజముగ కొల్తున్!
పాదాలను సేవించెద
నీదగు దయ చూపుమయ్య! నిరతము నాపై!

వ్యస్తాక్షరి:

విద్యని గూఢగు ప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్!!

తేది : 21-07-2005

## <u>విశాఖసాహితి</u>

పౌరగ్రంధాలయము, విశాఖపట్టణము.
గురుపూర్ణిమ - గురువారము.

సమస్య :

సీతకున్ జనియించె కృష్ణుడు! చేత శూలముతోమహిన్!!

పూరణ :

భూతలమ్మున రామచంద్రసుమూర్తి యెవ్వరి భర్తయో?
రాతయేమది, విష్ణువేవిధి, రాత్రికారను బుట్టెనో?
భూతనాథుడుసెల్లవేళల పోవుచుండును దేనితో?
సీతకున్–జనియించె కృష్ణుడు–చేతి శూలముతో!మహిన్!

దత్తపది : అన్న, విన్న, కన్న, తిన్న – భాగవతార్థములో.

పూరణ :

<u>విన్న</u>పమ్ము వినుము వెంటనే తెచ్చెదన్
<u>అన్న</u>మాట దప్పనాలకించు!
<u>తిన్న</u>గానె తెత్తు దివినుండు తరువును
కాంక్షతీర్చగలను <u>కన్న</u> నీకు!!

వర్ణన : సునామీ బాధితులైన చిన్నారుల ఆవేదన.

పూరణ :

విలవిలలాడుచుండిరట వేదననొంది సునామి బాధతో
నల కొనితెచ్చెనీ తగని యాపద నేవిధిబాలురోర్తురో!
నిలువగ నీడలేకనట నేరము జేసిన వారి రీతిగన్
పలువిధ కృఛ్రముల్‌బడెడు బాలురదుస్థితి దెల్పసాధ్యమే?

నిషిద్ధాక్షరి : అందంగా కందంలో మత్తకోకిలను గూర్చి

పూరణ : ఆహా నాదౌ నీ భా
రీహర్మ్యంబు పలుకున్ మరి స్వర మధువుల్!
కూహూ కూహూ యనుచున్
ఓహోయన కోయిలమ్మ యొప్పగు రీతిన్!!

వ్యస్తాక్షరి: జట్టి జగజంపు జడజంపు గొడుగుపోలె

తేది: 25-07-2005.

డా॥ వి.యస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
మద్దిలపాలెం, విశాఖపట్టణము.

సమస్య:

ముండవు కావునన్ సుమసమూహము దెచ్చితి నీకు కాన్కగన్

పూరణ:

ఎండలనెంచకన్ వడిగ నింతటి దూరము వచ్చితిన్ హరీ!
వండిన వంటకమ్ములను భక్తిని భోగము జేయదెచ్చితిన్ !
దండిగనిత్తు హారతులు,దైవమ! నామదినుండు నాదు రా
ముండవు కావునన్,సుమసమూహముదెచ్చితి నీకుకాన్కగన్!

దత్తపది : భద్ర, రౌద్ర , ముగ్ధ , సౌమ్య. స్త్రీ ప్రగతి గూర్చి.

పూరణ : విద్యలన్నేర్చు వేళల విద్యనాగ
భద్రతన్నదికోరవడ రౌద్ర యగుచు
సౌమ్య భావమ్ము తోడుత రమ్యముగను
ముగ్ధలను జేయు చుండెను ముదితనేడు!

వర్ణన: కళాశాల ఆవరణను బృందావనముతో పోల్చి.

పూరణ: పచ్చసైనట్టి వృక్షాలు హెచ్చుగాను
మెచ్చగలరీతి కనవచ్చునిచ్చటయ్యా!
వేణుగానమునే వినిపించు ఘంటు!
కృష్ణుడెవరన?మీగడ యిదిగో వీరె!

నిషిద్ధాక్షరి : రామాయణార్థంలో

పూరణ : రామా! నీదౌ సురుచిర
నామంబునుతలచుచుందు, నామది సతమున్!
ఏమని కీర్తించెద నిను
రామాయనిగాక వేరు రాముడు గలడే!!

న్యస్తాక్షరి : ఉగ్రవాదం గురించి –

1వ పా॥ 3వ అక్షరం – త
2 వ పా॥ 12 వ అక్షరం – డి
3వ పా॥18వ అక్షరం – మో
4వ పా॥ 11వ అక్షరం – వి

పూరణ :
భారత్త దేశమందు కడువాడిగనున్నది యుగ్రవాదమే!
ధారుణినున్న సజ్జనులు తావడిగా కలిపించుకోవలెన్!
కోరికలన్నిదీర్చమని కూడని కోర్కెల గోరి మోటుగన్
వైరిగ నిల్చె భారతికిభావిని లేకను జేసెనిద్దియే!!

తేది: 20-11-2006

## అక్షరలక్ష గాయత్రీ మంత్ర జప పరిసమాప్తి - పూర్ణాహుతి

స్వగృహంనందు, చినముషిడివాడ,
విశాఖపట్టణము.

సమస్య:

కృష్ణను చూచినంతటనె కృష్ణగళమ్మ సుధాంశువయ్యెగా!

పూరణ:

విష్ణువె దైవమంచు మరి విందునుజేయగ పేచియుంటినే
కృష్ణుడవైనరాముడవొ! యేదగు రూపున నన్నుబ్రోతువో!
కృష్ణుని వేషధారి! ఘనుడీతడు "మీగడరామలింగ" డీ
కృష్ణను చూచినంతటనె కృష్ణగళమ్మ సుధాంశువయ్యెగా!

దత్తపది: కింక, వంక, లంక, జింక మహాభారతార్థంలో.

పూరణ :

కింకంబెట్టిరి బాలురంత మరియా కేళిన్ విరుద్ధంబుగా
వంకల్జూసిరి బావిలోన పడనా బంతిన్వడిందీయగా!
లంకా! కాదిది, మాయజేయదగునా! రాదంచుద్రోణుండు, దా
జింకంగొట్టెడు బాణముంగొనుటచే, జిక్కెంగదా చేతికిన్!!

వర్ణన : విశాఖ పురవర్ణన

పూరణ: ఏమని చెప్పుదునమ్మా!
ధీమంతుల నిలయమ్మ! తెలుసో, లేదో!
నామంబది వైశాఖము
మేమెంచిన పురము సుమ్మ! మేల్కనుమమ్మా!

నిషిద్ధాక్షరి : తెలుగు భాష విశిష్టత

అమ్మా మాదౌ మదులన్
కమ్మని నీ సౌమ్యమైత్రి కాచున్ మరియా
సెమ్మది భాషన తెలుగే
నమ్మని వారెవరు తెలుగు నాటన్ చెపుమా!

న్యస్తాక్షరి:

1వ పాదం 5 వ అక్షరం – తా 2వ పాదం 16 వ అక్షరం –త
3వ పాదం 11 వ అక్షరం – గా 4వ పాదం 2 వ అక్షరం రు
(ఆధునిక వైద్య విధానము గురించి)

పూరణ:
పరుడగు తానెయున్న ప్రాణములన్ నిలబెట్టువాడు,యే
విఱపది లేదు వైద్యునకు! వేదము భారత దేశమందునన్!
కరగును నిల్వయౌ ధనము గారవ వైద్యుల చేతలందునన్
తరుణము యుండదే నిజము దానము నీవలె డబ్బు కొల్లగన్!!

తేది: 20-11-2005.

## Y.M.V.A. శ్రీధరాల వేంకటరమణ మెమోరియల్ హాలు అనకాపల్లి.

సమస్య:

పండితులకెల్ల సహజమే పాడు బుద్ధి!

పూరణ:

ఎట్టి సభకైన వేళకునేగుదెంచి
యెక్కి వేదిక మైకున చక్కగాను
వచ్చి, నచ్చిన పద్యాలు వరుస జదువు!
పండితులకెల్ల సహజమే "పాడు" బుద్ధి

దత్తపది:

మీనము , గానము , దానము , మానము
మత్స్యయంత్ర భేదనము – వృత్తం చంపకమాల.

పూరణ:

వరుడయి మీనముంగనియె బాణముదీయుచునర్జునుండు, ము
న్నెరిగినవానిరీతి , నృపుడిచ్చెడు దానముగైకొనంగ, తా
గురిసరి జూచి వేసెనొక కోల, సమానముగాగ యంత్రమున్
పొరిబొరి నేలకూలినది, మోహన రాగము గానమై చనన్!!

వర్ణన: ధరల పెంపు – మధ్యతరగతి వారిపై ప్రభావము.

పూరణ: వ్యాటటంచును మనకొక్క వేటువేసి
వస్తు ధరలను పెంచిరి; పస్తులుండు
మధ్యతరగతి వారికి మనుగడెట్లు
సాగగలదయ్య యీనాటి సంఘమందు!!

నిషిద్ధాక్షరి : భారత వికాస్ పరిషత్ సేవను గూర్చి

పూరణ : సేవన్‌కూల్చన్ ధాత్రిం
దేవా నీచంబుగాదె! నేడున్ నాడున్!
కావగ నాస్థితిగతులను
భావిని , భారత వికాస పరిషత్‌బుట్టెన్!!

న్యస్తాక్షరి :

1వ పా॥ 5వ అక్షరం దా 2వ పా॥ 8 వ అక్షరం శ
3వ పా॥12 వ అక్షరం ర 4వ పా॥ 14 వ అక్షరం థీ

పూరణ :

వణికిరి దానవుల్ సకల వానరసేననుజూచి ముందుగా!
కనుగొని రామ నీశరము, కైవడిసెంచక రాక్షసాధముల్
పనివడి పోరి, ఘోరమగు పైరము తోడను కూలిరందరున్
తనిసిరి వేల్పురెల్లరును దాశరథీ కరుణాపయోనిధీ!!

తేది:12-11-2006.

**భారతీ కళ్యాణ మండపం, నాయుడుతోట, విశాఖ.**
(శ్రీ తాతా వేంకట లక్ష్మీ నర్సింగరావు గారి పదవీ విరమణ)

సమస్య : చందమామిదె కాననయ్యెడు సౌరమీర కుహూనిశిన్

పూరణ:

సుందరాంగుడమాసరాతిరి జూడముచ్చట గొల్పుచున్
చందమామను పోలి పుట్టెను శర్మనామ వధానియున్!
బందుగు ల్కని  మెచ్చుచుండిరి, భావమందున నీవిధిన్
చందమామిదె! కాననయ్యెడు సౌరమీర కుహూనిశిన్!!

దత్తపది: లలిత, జనిత, వనిత, ఘనత. (అమ్మవారి వర్ణన)

పూరణ: జనతగాచెడు తల్లివి జగమునందు
అవని తనువుగ నుండిన అమ్మ! నీకు
లలిత పదముల తోడ మాలలనుగట్టి
ఘనతనొందంగనర్చింతు మనమునిండ!

వర్ణన: కార్తీక దామోదరుని గూర్చి

పూరణ: దీపంబుల నీకిడుదురు
కాపాడుము స్వామియనుచు కార్తీకమునన్!
ఆపై నైశ్వర్యమునకు

తాపత్రయ పడుచు జనులు దామోదరుడా!!

నిషిద్ధాక్షరి : నేటి విద్యావిధానము గురించి

పూరణ : శ్రీయుతమై మనమెల్లన్
యీయీ భూమింగనంగ నెట్లున్నదియో!
గాయము నొందియు, కరపై
పోయెనుగద నేటి విద్య! పుడమిం గలిలో!!

న్యస్తాక్షరి : శారదాంబ స్తోత్రం.

1వ పా॥ 5వ అక్షరం– భా 2వ పా॥ 8వ అక్షరం – ర
3వ పా॥ 12వ అక్షరం – త 4వ పా॥ 13వ అక్షరం – ము

పూరణ:

తలచెద భారతీ! తొలుత ధైర్యముగల్గగ నండదండకై!
నిలిపెద పద్యవార్ధిని నీ శుభ పాదము నన్ను బ్రోవగా!!
మలచెదనెల్ల విద్యలకు మాతవు నీవని హృద్వనమ్మునన్!
నిలువుము నా గళమ్మునను నిత్యమునెంచెద శారదాంబరో!!

తేది: 25.02.2007

**విజయభావన**
**శ్రీ మహారాజా సంగీత కలశాల,**
**విజయనగరము.**

విజయభావన భావనా విభవమందు
నాదు అష్టావధానమ్ము పాదు గొల్పి
ధన్యతను గూర్చితే పైడితల్లి పేల్ప!
విజయమొసగుము ప్రార్థింతు వినయ మొప్ప!!

సప్తమావధానమందు సంస్తుతింతునయ్య! సం
దీప్త భావనా విశేష దివ్య పద్య మాధురిన్
ఆప్తులై యొసంగుడయ్య ! యాశిసు ల్సభాసదుల్
ప్రాప్తిలింగ చేయునవియె బాల వాగ్జయమ్మిటన్!!

సమస్య :

పుష్టికి తుష్టికిన్నరులు పుర్వుల మందులువాడ మేలగున్!

పూరణ:

ఇష్టముతోడ పంటలను యేపుగపెంచెడి వారలెల్లరిన్
కష్టపడంగ జేసెడివి కానగ చీడల రూపుమాపగన్
పుష్టికితుష్టికిన్ నరులు పుర్వుల మందులువాడ మేలగున్!
నష్ట వినాశ కారకము నవ్యతగల్గిన తీరుతెన్నులన్!!

దత్తపది: అమ్మ , కొమ్మ , నిమ్మ , బొమ్మ స్వార్థ త్యాగంతో
(భాగవతార్ధములో)

పూరణ: <u>అమ్మ</u>ణి కొఱకు శ్రీకృష్ణు డడవిలోన
<u>కొమ్మ</u> మాటున దాగిన గుహను జొచ్చి,
పోరునన్ జాంబవంతుని <u>బొమ్మ</u>ళించి,
కొమ్మ <u>నిమ్మ</u>ని మణితోడ, కోరె వలచి.

వర్ణన: క్రికెట్టు, ఎన్నికలు, శివరాత్రి కోలాహలముతో కూడిన విశాఖ వర్ణన.

పూరణ: ఏమని చెప్పెదనమ్మా?
ప్రాముఖ్యత గల్గె బ్యాటుబంతాటలకున్;
నామంబున కెన్నికలకు;
కామాంతకు తీర్థములకు – గనగ విశాఖన్!!

నిషిద్ధాక్షరి: అర్థనారీశ్వర తత్త్వము గూర్చి.

పూరణ: నాదౌ తరమొక్కో? శ్రీ
మోదంబున్ చేర్చునట్టి మూలపుటమ్మా!
పాదంబుల సేవించెద
భేదములేనట్టి యాది వేల్పులు మీరే!!

న్యస్తాక్షరి: శారదాంబ స్తోత్రం

1వ పా॥ 11వ అక్షరం – గా 2వ పా॥ 4వ అక్షరం – ర
3వ పా॥ 15వ అక్షరం – బు 4వ పా॥ 21వ అక్షరం – దా

పూరణ:

కనగను శారదాంబ నను గాచెడి తల్లిగనెంతునెమ్మదిన్!
మన వరదాయినన్ తలచి మాతలపేలుపునంజలించెదన్!!
తనయులమ్మ నీదుదరి , తల్లివిగా బుధరాశికైన , మా
మనముల నిల్చి, మమ్ములను మాన్యులజేయుముమాత శారదా!

తేది:20-05-2007

# బ్రాహ్మణ సమాజం - ఆనంద్ భాగ్ శంకరమఠం, మల్కాజిగిరి, హైదరాబాద్.

సమస్య:

కపిని వరించి పార్వతి సుఖంబుల రెంటిని కూర్పగావలెన్!!

పూరణ:

రిపుల జయించే రాముడవలీలగసేవిధి నాచరించుటన్!
కృపగొని భార్యయై శివుని కీర్తిని పెంచిన నాతి యెవ్వరో!
అపి, జనులేమికోరుదురు!ఐదది యేడగుసెత్తెరుంగునన్!!
కపినివరించి–పార్వతి–సుఖంబుల–రెంటినికూర్పగా వలెన్!!

దత్తపది : గాయత్రి, ధరిత్రి, సావిత్రి, సుధాత్రి – విశ్వశాంతి.

పూరణ:
లేదు సఖ్యత జూడ **ధరిత్రి**లోన
హింస **సావిత్రి** పట్టుగా హెచ్చెనమ్మ!
కరుణతోజూచి **గాయత్రి** కాచు గాత
దేశముల నెల్లను **సుధాత్రి** దేవి వగుచు!!

వర్ణన: వసంత ఋతు వర్ణన , మత్తకోకిల వృత్తంలో.

పూరణ:

మత్తకోకిల కూయుచుండును మావికొమ్మల మాటునన్
చిత్తముల్ విరబూయు రీతిని చెట్లపై చిగురింపగన్!
క్రొత్తవత్సరమాదియౌనది కోరిదెచ్చును సంపదల్!
మత్తకోకిల జెప్పసాధ్యమె! మా వసంతుని శోభలన్!!

నిషిద్ధాక్షరి: శంకరాచార్యస్తుతి.

పూరణ: ఆహా మీరల్ నాదౌ
దేహంబున చేరిరొక్క? ధీపై స్వామీ
యూహింపని రీతిగ నే
సాహసముంజేయనుంటి శంకర వరదా!!

న్యస్తాక్షరి:

1 పా॥ 4వ అక్షరం – రా 2వ పా॥ 13వ అక్షరం – మా
3వ పా॥ 9వ అక్షరం– య 4వ పా॥ 16వ అక్షరం – ణం

పూరణ:

చేరి ము<u>రా</u>రి, నీదు పదసీమను నా తలనుంచి మ్రొక్కెదన్
ఏరికినైన దైవమని, 'హే!పర<u>మా</u>త్మా' యటంచుగొల్చెదన్!
వారిదమీవు నాదు భ<u>య</u>పావకమున్ తొలగించివేయగా
కోరెద కృష్ణమూర్తి నిను కూర్మిని! దేవగ<u>ణం</u>పు శ్రేష్ఠుడా!!

తేది:22.05.2007

## శ్రీ బాలాత్రిపుర సుందరి అమ్మ వారి ఆలయం, కొవ్వూరు,పశ్చిమ గోదావరి.

సమస్య: మేమాసమునందు శైత్యమేర్పడుప్రజకున్

పూరణ: ఏమాభానుని జృంభణ
మేమని!జనులెల్ల జేరిరిష్టము తోడన్
క్షేమంబని 'ఊటీ'; కను
మేమాసమునందు శైత్యమేర్పడుప్రజకున్

దత్తపది : అరుణ, కరుణ, చరణ, డరన – మక్కామసీదులో బాంబు పేలుడు.

నీ**చ రణం**బులపేలా?
ఆచరణం**గరుణ** గూర్చి యారాధింపన్
యోచించి పే**డర న**రుల
గాచుమయా **యరుణ**మేల కాల్పులపేలా?

వర్ణన : బాలా త్రిపుర సుందరీ స్తోత్రం

పూరణ:
తల్లీయేవిధినీదు రూపమహిమన్ ధ్యానింతు నానెమ్మదిన్
వల్లానొక్కొ? కృపానిధీ!త్రినయనీ!వర్ణింప నా సాధ్యమే!!
కల్లల్చెప్పగ జాలనమ్మ జననీ !కాత్యాయనీ! భైరవీ!!
తల్లీబాల! పసన్నమూర్తి! త్రిపురా! ధ్యాస న్నిను న్నిల్పెదన్!!!

నిషిద్ధాక్షరి: ఎండిన గోదావరిని అందంగా......

పూరణ: ఆహా! నీకై తీసెన్
మోహంబున మాదు మాస్య మూలంబగుచున్!
వాహిని గౌతమి దీర్పన్
దాహంబును సూర్యదేవ! తానెండెగదా!!

న్యస్తాక్షరి: గ్రీష్మర్తు వర్ణన –

1వ పా॥ 1వ అక్షరము – క, 2వ పా॥ 3వ అక్షరము – చ,
3వ పా॥ 6 వ అక్షరము – ట, 4వ పా॥ 8వ అక్షరము – త,

పూరణ:

కలవరమందగా జనత, గాల్పుచునుండగా సెండలీ ధరన్
తలచక తప్పదా శశిని, తానిడు పెన్నెల శీతలమ్ములన్!
అలయెటు మంటపోవునని,యాత్రముతోడుత నుండిరేజనుల్!
సలసల క్రాగి భూతలము సాటిగ నిల్చెను సూర్యమూర్తికిన్!!

తేది: 07.04.2008

## సర్వధారి ఉగాది
## కేమ్‌బ్రిడ్జ్ హైస్కూలు, శృంగవరపుకోట.

సమస్య : సత్కవి ధరింపరాని వేషములు గలవె!

పూరణ : కలవు!కలవయ్యా అన్నియు కవులయుందె!
వలయమగి విశ్వమే కవికలము నందు!
బ్రహ్మ,విష్ణువు,రుద్రునా బరగునతడె!
సత్కవి ధరింపరాని వేషములు గలవె?

దత్తపది : వర్గము, దుర్గము, స్వర్గము, మార్గము
– భారతార్థములో

పూరణ : తెలిసినంతసె **మార్గము** బలిమి గనక
దుష్ట**దుర్గము**నచ్చొచ్చె దోడులేక!
శత్రు**వర్గము**న్ చండాడి సార్థకముగ
సాగె నభిమన్యుడమరుడై **స్వర్గము**నకు!

వర్ణన : వసంత ఋతు వర్ణన

పూరణ : మత్తకోకిలమ్మ కూయ మావికొమ్మ మాటునన్
చిత్తమెంత విచ్చుకోదె!చిత్రవర్ణ భాసమే
సొత్తుగా వసంతకాలశోభ! సర్వధారియై
క్రొత్త వత్సరమ్మ! రా! తలూచి! స్వాగతించెదన్!!

నిషిద్ధాక్షరి: తెలుగు భాష గొప్పతనం.

పూరణ : అమ్మా నీ గాత్రంబే
కమ్మనిదౌ! కాంచినన్ సుఖంబులనిడుగా!!
అమ్మధురత్వము వీడుచు
మమ్మీ, డాడీల బలుక మాన్యంబగునే?

న్యస్తాక్షరి : సమాజ స్థితిగతులు.

1వ పా॥ 3వ అక్షరం–స , 2వ పా॥ 5వ అక్షరం–ర్వ
3వ పా॥ 13వ అక్షారం–ధా 4వ పా॥ 12వ అక్షరం–రి.

పూరణ :

ధీరస్థమింతలేక రణధీరములంబడె రాజకీయముల్
చేరగ సర్వసంపదల చెంతకుజూచు జనాళి యెంతయున్
వారసుట్లుగా యువత వాహ్! యని ధాత్రి క్రికెట్టులో బడెన్
చేరి నుతింపుడీ! భవిత శ్రీ హరి పాదములట్లుగా! సదా!!

తేది: 22.05.2007

## శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం,
## కొవ్వూరు,పశ్చిమ గోదావరి.

సమస్య: కొండసెత్తి యశోద ముద్దులు కుమ్మరించెను పేడ్కతో!

పూరణ: దండుగౌను మహేంద్ర పూజలు దండిగానిటు రండయా
వెండి, వెండి భజించెనేయ పేడ్కతో గిరి రక్షయౌ
అండసేనని గొల్లవారలకార్తిదీర్చెను కృష్ణుడా
కొండసెత్తి, యశోద ముద్దులు కుమ్మరించెను పేడ్కతో!

దత్తపది :హనుమ, కనుమ, మనుమ, వినుమ.
(ఆంజనేయ స్తుతి)

పూరణ :
కను మదార్తిని, యుంజనీసుత! కాచి రక్షణ నీయవే!
వినుమ దేవ! మహాను భావ! వివేకముందగ కూర్పవే!
మనుమటంచును దీర్ఘకాలము మాస్యులన్ మము జేయుమా!
హనుమ! పాదమునాశ్రయింతు! విహాయసాధ్వ విహారివే!!

వర్ణన : హనుమంతుని సాగర లంఘనము.

పూరణ : కన దేవానీకంబే
హనుమకు శ్రీరామకార్యమందున విఘ్నం
బును సురసాకృతి బంపగ
ననిలాత్మజుడది తరించి యంబుధిదాటెన్!

నిషిద్ధాక్షరి : గోదావరి గురించి – తేటగీతిలో

పూరణ : అమ్మ నీకడ చేయుగా నతిథిగాగ!
నిలకు పంపిన వేల్పుపై యీ విధిన్, న
నుం గనుంగొన నేతెంచెనో యనంగ
శారదాంబయె గౌతమై చేరెనిచట!!

న్యస్తాక్షరి: వ్యాసకృతి భారతం తెలుగుసేత.

1వ పాదం 2వ అక్షరం – ర
2వ పాదం 11వ అక్షరం – భా
3వ పాదం 21వ అక్షరం – తం
4వ పాదం 14వ అక్షరం – శ్రీ

పూరణ :

అరయుగ వ్యాసమూర్తి కృతియౌనయ, పంచవేదమీ ధరన్!
వరమగు మానవాళికిని భాగ్యమగున్! శతజన్మ పుణ్యమౌ!
సురవరులాదిగా నతుల శుద్ధిగజేసెడు గ్రంథమే! సతం
బరయును పృధ్వికార్యములనంతయు శ్రీకరమట్లు జేయుగా!

తేది: 23 - 06 - 08.

## శ్రీ లలితాపీఠం, లలితానగర్,
## విశాఖపట్నం.

సమస్య: పరసతి పొందుపొందు మగవారికిఁ గల్గవెభోగభాగ్యముల్

నిరతము కామలోలురయి నీచములై తగనట్టి కృత్యముల్
విరివిగ నాచరింపగ వివేకవిహీనత దాపురించు – నే
పరసతి పొందుపొందు మగవారికిఁ; గల్గవె భోగభాగ్యముల్
ధరను భవాని పావన పదాంబుజ సీమను చిత్తముంచినన్!!

దత్తపది: హరి, అరి, విరి, సిరి – నరసింహ స్తుతి:–

హరి నరసింహరూపమున నా దనుజాధిపు నుర్విగూల్చగా
నరయగ పోరునందున విహంగతురంగుడు నంకపీఠిపై
అరిని వధించి, వాని భవయానముఁ దీర్చెను; వేల్పులెల్లరున్
విరులను వృష్టిగాగ కురిపించిరి చూసి రిపుక్షయంబిలన్!!

వర్ణన: తొలకరి జల్లులు:–

మలమల మాడ్చుచుండనిల మండుచు నెండలు నేకధాటిగా!
తొలకరి జల్లులీయవొకొ? తోషపయోధి జనాళిక, ంత మే
నలరగ, నుల్లముల్లసిల హో! యని యీ యవధాన సత్సభల్
పెలపెలబోవుచుండెనని పేడుకఁదీఱరె పెండిపెండియున్!!

<u>నిషిద్ధాక్షరి</u>: లలితాంబ గూర్చి:–

నీపై యుండన్ మాయెడ
శ్రీపై, యోటంబు యున్నె చిరుయన మాతా!!
దేవి లలితాంబిక నిను
భావింతుము సతము మాకు భాగ్యములిడుమా!!

<u>న్యస్తాక్షరి</u>: అవధూత వర్ణన:–

1వ పాదం 6వ అక్షరం – మ
2వ పాదం 9వ అక్షరం – హో
3వ పాదం 14వ అక్షరం – స్వా
4వ పాదం 18వ అక్షరం – మి

ప్రార్థింతున్ న<u>మ</u>హోయటంచు మది, భవ్యాఖ్యానముల్ చెప్పె, నే
నర్థింతున్ కనగా మ<u>హో</u>బ్ధివినపే యాచార్య! నాకిమ్మదే
వార్థింబోలిన సద్యశమ్ము వడి, నీపై <u>స్వా</u>మి నారక్షగా
సార్థక్యంబునుఁగూర్చు సిద్ధవర! విశ్వాసింతు నిన్ స్వా<u>మి</u>గా!!

తేది: 15 - 05 - 2010.

## తెలుగు పండితుల శిక్షణాతరగతుల సందర్భంగా జిందాల్ భారతి విద్యామందిర్, కొత్తవలస విశాఖపట్నం.

సమస్య: అమవసనాడు వెన్నెలలహో ! కననయ్యె మనోహరంబుగా!!

రమణి మనంబుదోచి, ప్రియరాగ సరాగ పరాగ లీలతో
విమల మనస్కుడై విరహ వేదనమున్న వసు క్షితీసుకున్
మమత వెలుంగ నిచ్చునెడ మౌక్తిక మాలిక మంజువాణి; య
య్యమవసనాడు వెన్నెలలహో ! కననయ్యె మనోహరంబుగా!!

దత్తపది: పంట, మంట, జంట, వంట – కీచక వధ.

గదను వీడి నాడు గరిట పట్టుట నేర్చె
<u>మంట</u>లెగయు చుండ మానసమున;
నిగ్గు దేల్చె భీమ ని<u>ప్పంట</u> కీచకున్
<u>వంట</u> మాని బకుని <u>జంట</u> జేర్చి!

వర్ణన: తెలుగు పండిత శిక్షణ గూర్చి – చంపకమాలలో.

బడులను విద్య నేర్పెడు ప్రభాకరులై నిజ శారదాంబికన్
వడి మనమందు గొల్చుచు నివాసముగా సతతమ్ము నెంచు మీ
బడలిక తీర్చి వేయగను భవ్య విచక్షణ శిక్షణమ్ముగా
నిడ, నిటు లెంచుటంగనగ నెందరి శ్రేయమునెంచుయో గదా!

నిషిద్ధాక్షరి: జిందాల్ భారతి విద్యామందిర్ గూర్చి, కందంలో.

శ్రీ వేధా శుకనిభ వా
గ్దేవిం దమ దిక్కనంగ దివ్యము నాన్ వే
భావించుచు "భారతి వి
ద్యావేదిక" గా వెలుంగు ధర "జిందాలే"!

<u>న్యస్తాక్షరి</u>: చందనోత్సవము :-

1వ పాదం 12వ అక్షరం – త
2వ పాదం 12వ అక్షరం – ర
3వ పాదం 12వ అక్షరం – త
4వ పాదం 12వ అక్షరం – మ

వేడుకజూడ వచ్చిరదె వేడి, తగన్ శమియింపజేయుగా
కూడి జనాళి తీర తమ కోర్కె రయంబున చందనమ్ముగా
మాడుచునైన సెండలకు మారుతముల్ పెస వీచు వేళలో
జోడు నుంచి చేతులను జ్యోతి మయున్ నిను గొల్తురే హరీ!!

తేది:15-07-2010

## శ్రీకృష్ణదేవరాయలు పట్టాభిషేక పంచశతాబ్ద్యుత్సవ సభ
## డా॥ వి.యస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
మద్దిలపాలెం, విశాఖపట్టణము.

సమస్య: కుంజర యూథంబు దోమ కుత్తుకజొచ్చెన్

పూరణ:

రంజింప చలన చిత్రచి
రంజీవియె రాజకీయ లంపటుడగుచున్!
భంజితుడయ్యెన్, చూడగ –
కుంజర యూథంబు దోమ కుత్తుకజొచ్చెన్!

దత్తపది: శ్రియ, ప్రియ, నయన, అనుష్క –
కృష్ణ దేవరాయల ఆస్థాన వర్ణన.

పూరణ:

<u>శ్రియ</u>ముంగూర్చు మదాంధ్రభోజు కొలువున్, శ్రీరమ్యమౌ రీతిగా
<u>ప్రియ</u>మారంగ కవిత్వ తత్త్వ ఘనులన్ పేరోలగంబొప్పదే
<u>నయనా</u>నందకరంబు, శ్రోత్ర హితమై నాడుండెనుత్కృష్టతన్
దయనీయంబగు నెల్ల స్వీయ కవితన్ <u>ధానుష్కు</u>లౌ స్పర్థతో!

వర్ణన : కృష్ణ దేవరాయలు – సాహితీ సమరాంగణా
సార్వభౌముడు.

ఎవ్వడు సాటిరా గలడు కృష్ణ మహీవిభు వైభవోన్నతిన్
పువ్వులు పూయునట్టి క్రియ పూచె ప్రబంధ కవిత్వ సంతతుల్
"రవ్వ"గు గాదె ధాత్రి చతురంగ బలాఢ్యుడు రాయలేంద్రుడే!
అవ్వగు తెన్గు తల్లి కిల నాత్మజుడయ్యెను కీర్తి కాయుడై!!

నిషిద్ధాక్షరి: భువన విజయ సభను హంపినగరంలో ప్రదర్శిస్తే,
రాయల వారి స్పందనను ఊహించి చెప్పాలి.

ఆహా! యీ కవి యుతమౌ
మోహిని గా కొండు భూమి మోదంబగునే
దేహంబుబ్బును, రాయల
గేహంబున "భువన విజయ" కీర్తి గనంగా!

న్యస్తాక్షరి: 1వ పాదం 4వ అక్షరం – డు
2వ పాదం 5వ అక్షరం – ము
3వ పాదం 7వ అక్షరం – వు
4వ పాదం 10వ అక్షరం – లు

చేరరాడు కవీశుడెవ్వడు చిత్రమట్లు సభాస్థలిన్
సారమెంచ ముదంబునందడు సాగరంబగు సాహితిన్
కారణంబగు భావుకుల్ – నిజకావ్య తత్త్వవిశారదుల్
చేరుటన్ కవి దిగ్గజమ్ములు శ్రీమహీపతి చెంగటన్!!

తేది:16.08.2010

## కళావేదిక
## పౌరగ్రంథాలయం - విశాఖపట్టణము.

సమస్య : కారమునోటనున్న మమకారము కల్గును వేదవిద్యపై

ధారణ పిక్కటిల్లగ సదా నిజధర్మ ప్రవర్తనమ్ముచే
భారము కాదు జీవనము , భవ్యము కాగలదయ్య! సంస్కృతీ
సారమునెంచిచూచి మనసారగ దైవముగొల్చి, పైన నోం
కారమునోటనున్న మమకారము కల్గును వేదవిద్యపై!

దత్తపది : మిన్న, కన్న, అన్న, ఎన్న (ఉత్పలమాలలో)
తెలంగాణా కోసం విద్యార్థుల ఆత్మహత్యలు, తల్లుల ఆవేదన.

<u>ఎన్న</u>క తల్లిదండ్రిగతి, నీవిధి ప్రాణము తీసికొందువా
<u>యన్న</u>! యటంచునేర్చుతరి! నమ్మమనంబున పొంగుదుఃఖముం
**గన్న** హృదంతరాళమున కల్గిన వేరగు రాష్ట్రకాంక్షయే
**మిన్న**గునంచు నెంచుటది మేలగునే? ప్రియ పుత్ర రత్నమా!!

వర్ణన: రోశయ్య పాలన, చంద్రబాబు వేదన, చిరంజీవి వాదన,
కె.సి.ఆర్. రోదన

దివికేగ పదవి తిరమయె !
శివశివ ! పరువది మరాఠచిక్కుల బడియెన్!!
రవమయె "ప్రరాప" తాపము
స్తవనీయమొకో గులాబి జవముడుగునికన్!!

నిషిద్ధాక్షరి : శ్రావణ లక్ష్మి వైభవం.

శ్రీవై! మాలో ధీవై !
కావా భాసింప జేసి కామ్యము దీర్పన్
నీవిచ్చి యెల్ల జనులకు
శ్రావణమా బ్రోవుమమ్మ! సంపదలిడుమా!

న్యస్తాక్షరి: ఉత్పలమాలలో రామనామామృతం.

1వ పాదం 13వ అక్షరం – రా
2వ పాదం 8వ అక్షరం – మ
3వ పాదం 16వ అక్షరం – నా
4వ పాదం 18వ అక్షరం – మం

రాఘవసచ్చరిత్రము వరమ్ము ! వి<u>రా</u>మములేక వ్రాయుటే
లాఘవమౌగదా, వి<u>మ</u>ల రామ మరామ మరామ యన్నచో
ధీఘనశాలియౌ సుగుణ ధీరుని సన్నుత<u>నా</u>మమెంచగా
నా ఘనకీర్తినిచ్చునది యందర మందుద మట్టి <u>మం</u>త్రమున్

తేది: 29.08.2010

## తెలుగు భాషాదినోత్సవము

శ్రీ గిడుగు వెంకట రామమూర్తి 147 వ జయంతి
జిల్లా పరిషత్‌హాలు, విశాఖపట్టణము.

సమస్య :

రమయగు మద్య మత్త జనవ్రాతము రంజిల చేయు రామనాన్

సమయము గాదొకో మిగుల చల్లన జేయగ సంస్కృతిన్! సదా
దమమున కై చెలంగి కుపథమ్మున పోవుట వెంచ కాలసా
రమయగు, మద్యమత్త జనవ్రాతమురంజిల చేయు;"రామ" నాన్
శమము కలుంగగా వృజిన సర్వము ఖర్వముగున్! భజించినన్!

దత్తపది : కరము, కరము, కరము, కరము అర్థభేదముతో
చంపకమాలలో – తెలుగు భాషాదినోత్సవం గూర్చి.

**<u>కరము</u>** కరమ్ములం గడు ప్రకాశము తోడుత వెల్గుతెల్గు – శం
**<u>కరమ</u>**గు! సంశయంబు విడి కావ్య జగంబు మనంబునన్ వహిం
పర ! కని దేవతాని**<u>కరమ</u>**ంతయు నాశిసులంద జేయదే!
పొరిపొరి పొత్తముల్ గొనుడి పొల్పుగ మీ **కరముల్** తరింపగా!

వర్ణన : తెలుగు తల్లికి కవి ఓదార్పు!

పూరణ : పల్లె పల్లెను పద్యాలు పాడిపాడి
తెలుగు నిలుప వధానులై తేజరిల్లి
పౌరులెల్లరు ఛందంపు పటిమ గనిన
నిలెచెదవు నీవు నేండ్లేండ్లు నిక్కముగను!!

నిషిద్ధాక్షరి : తెలుగు భాషకు గతవైభవం తిరిగిరావాలని!

పూరన : ఏ భాగ్యంబున్ లేదో
యీ భూరి పయస్సుధేభ మేయెడ గానన్
సౌభాగ్యము శోభిల్లగ
పే భయమడగంగ హృదయపేదిన్ నిలుమా!

న్యస్తాక్షరి: చంపకమాలలో అవధానం విశిష్టత.
1వ పాదం 5వ అక్షరం – చం
2వ పాదం 9వ అక్షరం – ప
3వ పాదం 15వ అక్షరం – క
4వ పాదం 18వ అక్షరం – ము

కవికుల చంద్రుడై! బుధుల గౌరవమందిన మాడ భూషిచే!
నవతరమందు నొంది పలు యంశములన్ విలసిల్లుచుండె, మా
నవభవితమ్ము గాంచి యిల నాక మనేకము సృష్టి చేయుగా
కవులు వధానులై, ప్రజలు కావలె నెంతయు శేముషీనిధుల్!

తేది: 15.11.2010

పీఠికాపుర ఆస్థాన కవి – శతావధాని

## శ్రీ ఓలేటి వెంకటరామశాస్త్రి గారి జయంతి
## ఆంధ్రీకుటీరం , పల్లెపాలెం.

సమస్య :
ముచ్చటగొల్పు ముద్దియకు మూతిని మీసముమొల్చెవింతగా

పూరణ :

కచ్చితమైన నిర్ణయము గైకొని, యంబ తపంబు చేయగా
మెచ్చి వరంబునిచ్చె పరమేశ్వరుడామెకు మారురూపమున్
వచ్చి! శిఖండి నా బరగు వానికి – రోషము హెచ్చ నంతలో
ముచ్చటగొల్పు ముద్దియకు మూతిని మీసముమొల్చె వింతగా!

దత్తపది : రాముడు, భీముడు, కాముడు, సోముడు
లంకాదహనం.

పూరణ :
<u>రాముడు</u> సీతకై వగవ, రాక్షస మాయలు త్రెళ్ళజేయగా
<u>సోముడు,</u> భానుడున్ కనుల శోభగ నిండిన వాయుపుత్రుడే
<u>భీముడ</u>నంగ లేచి, యతి భీకర సాగరలంఘనంబుచే
<u>కాముడు</u> నిండినట్టి దశకంఠుని లంకను కాల్చె నహ్హాహో!

వర్ణన : మేఘాలలో చిక్కుకుని ప్రమాదంలో చనిపోయిన
ముఖ్యమంత్రి డా॥రాజశేఖరరెడ్డి విషాదము గూర్చి.

ఆ జననేత లేడు ! మనహాయికి సత్పథకంబు పెట్టి తా
నే జగమందెనో? జనుల హృద్వనమందున నిల్చి నాడవే!
నీ జయ గీతి పాడుచును! నెమ్మది కోవెల కట్టిరీ ప్రజల్
పూజలొనర్చుచుండిరిల పూర్ణయశస్కుడ! రాజశేఖరా!

నిషిద్ధాక్షరి: శ్రీగణపతి వర్ణన – కందంలో.
1వ పాదంలో బ నిషేధం, 2వ పాదంలో మ నిషేధం
3వ పాదంలో య నిషేధం, 4వ పాదంలో త నిషేధం

పూరణ : పార్వతి ప్రియమగు పట్టివి
శర్వు త్రిశూలంబునోర్వ జాలినవాడా!
సర్వులు నిన్నెంతురు శుభ
పర్వములన్ విఘ్ననాథ వరముల బడయన్!

న్యస్తాక్షరి : ద్రౌపదీపరిదేవనం గూర్చి.
1వ పాదం 5వ అక్షరం – చి, 2వ పాదం 1వ అక్షరం– స,
3వ పాదం 7వ అక్షరం – మా, 4వ పాదం 10వ అక్షరం– క.

అభయము <u>చి</u>క్కదేలయని యార్తినిదీర్పగ వేడె కృష్ణునిన్
<u>స</u>భను దురాత్మకుండు నిజ సంస్కృతినెంచక యాజ్ఞసేని, నన్
బుభవులబ్రోచు<u>మా</u>ధవుడ!కృత్యమునృత్యమటంచుజూచు యీ
కు భువననాధుద్రుంచియి<u>క</u> గూర్పుము!పంచుము!వస్త్రసంపదన్

తేది: 03- 04 - 2011.

# శ్రీ ఖర నామసంవత్సర ఉగాది
## శ్రీ అన్నమాచార్య సంగీత పీఠం.

శ్రీ గౌరీశ్వరస్వామి ఆలయ పురాణ సహిత కల్యాణ వేదిక,
చోడవరం

సమస్య:

మంగలవాడు భర్తయని మాధవి సంతసమందునెంతయున్ !

అంగడులందు లభ్యమగు హానికరమ్మగు తిళ్ళవేవియున్
మ్రింగడు! మద్య,ధూమముల మేనును క్రుళ్ళగబెట్టడెంతయున్
సంగమమొల్లబోడు మనసా, వచసా సతితోడదక్క; నీ
మంగలవాడు భర్తయని మాధవి సంతసమందునెంతయున్ !

దత్తపది: నీరసం,రసం,సరసం,విరసం – క్రికెట్‌టీం విజయం

> <u>**నీరస**</u>మింతలేక – నవినీతికి తావిడి సుంతమాత్రమున్
> వారసులట్లు బోక – <u>**రస**</u>భావము నిండగ క్రీడలందునన్!
> సారసలోచనుల్ <u>**సరస**</u>సంఘముల్తై యభిమానులెల్ల యూ
> హా రచనంబులన్ సలిపినట్టుల తావి **రస**ంబు చిల్కిరే!!

వర్ణన : పెరుగుతున్న ధరలు , సామాన్యుని ఆవేదన

పూరణ : గుప్పెడు పప్పే చప్పన !
ఉప్పొకటే కడలి యందు నుచితంబయ్యున్
కుప్పలుకూరలు – గొప్పా?
చొప్పున నవి కొనగ లేదు! సొమ్ము కటకటా!

నిషిద్ధాక్షరి : అరిషడ్వర్గాలను జయించి దైవ సాన్నిధ్యం పొందాలి.

పూరణ : శ్రీ లొల్కన్ శ్రీలొప్పన్
శ్రీలై మహినిండ, బుద్ధిసిద్ధతమాకున్
పాలించెడు తల్లిగ నిడు
కాలపుచక్రమునబడక కైవల్యంబున్!!

న్యస్తాక్షరి : 1వ పాదం 6వ అక్షరం – ణు
2వ పాదం 5వ అక్షరం – భా
3వ పాదం 9వ అక్షరం – యు
4వ పాదం 7వ అక్షరం – భూ

పూరణ:
కనపరమా<u>ణు</u>వేని మనకాంతులవెల్లను త్రుంచివేయు నే
మనియెద? <u>భా</u>రతావనియు నల్లలనాడగబోదు! ఖండమే
మనగ సదాశ లేదు! <u>యు</u>నుమానమె భావిని జీవనమ్మహో!!
అనుపమపంచ<u>భూ</u>తములయాగ్రహమున్ భరింరియింపశక్యమా!

తేది: 25.07.2011

## శ్రీ కావ్యకంఠ వాసిష్ఠ గణపతిముని 75వ ఆరాధనోత్సవం గణపతి ముని స్మారకమందిరం, కలవరాయి అగ్రహారం.

సమస్య : కుంజరయూథంబు దోమకుత్తకజొచ్చెన్!

పూరణ : భంజితులై ద్యూతంబున,
రంజింపగ జేరిరా విరాట్పురుసభకున్
అంజలిడుచు పాండవులే –
కుంజరయూథంబు దోమకుత్తకజొచ్చెన్!

దత్తపది : చెఱువు, కఱవు, పరువు, దరువు
సాంఘిక పరిస్థితులు.

పూరణ : **చెఱువు**లెండలనింకుటన్ చింతమిగిలె
**కఱవు** లోకవంక తేర నాకలి చెలంగె
రాజకీయంపు **పరువ**ది రాసభంబె
**దరువు** వేసిన దొరకదు ధర్మమెచట!

వర్ణన : సౌందర్యలహరి మొదటి శ్లోకానికి స్వేఛ్ఛానువాదం.

అమృత పయోధి మధ్యమున నాపయి దేవతలెల్లరక్షయై
విమలకదంబ రాజవన వృక్ష సమూహహములావరింపగా
కమలము బోలు మండపము, కాంచన పూరము, ద్వీపసాకృతిన్
సుమనస పూజితాంబికయు శోభిలుశైవుని మంచమందునన్

నిషిద్ధాక్షరి : ప్రత్యక్షదైవమైన సూర్యుని వర్ణన.

పూరణ : శ్రీపై దేశస్థుల స
ద్భావంబులు, మాన్యవేద్య "పాతు" యనంగా
రావించపె యారోగ్యము
కావందగు జనుల నిత్య కర్మలు గనుచున్!

న్యస్తాక్షరి : 1వ పాదం 5వ అక్షరం – కా
2వ పాదం 8వ అక్షరం – వ్య
3వ పాదం 11వ అక్షరం – కం
4వ పాదం 15వ అక్షరం – ఠ

ఉభయ సుకా్వ్యసంతతిని యుద్ధతనేర్చిన బ్రహ్మతేజమై
అభయము నిచ్చె నవ్యముగ నాంధ్రమునందున దేవతాంశ నీ
కభిమతమైనదే కవనకం దము సుందరనాయనార్యుడా!
శుభముల గూర్చునారమణు సూనృత కంఠయినీకు తోడయెన్

ఆశువులు: అరుణాచలారుణారుణ
కిరణప్రద్యోతనర్షి! కింకరుని గతిన్
స్మరియించెద సద్భక్తిని
నిరతము మదిలోన నిలిపి నిత్యుని రమణున్!!

రమణుండే దిగివచ్చెను
సుమనస్కుడు నాయనార్యు సుస్థిర గతికిన్
విమల యశోధీరతకును
సమతూకము వేయు కావ్య సమితింజూడన్!

తేది:29. 07. 2011

కుర్తాళం పీఠాధిపతి

**శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి వారి**
**చాతుర్మాస్య దీక్ష సందర్భంగా**
**శ్రీలలితాపీఠం, విశాఖపట్టణము.**

సమస్య :

పల్లమునుండి యెత్తునకు పారు జలంబులు సర్వవేళలన్

పూరణ :

ఉల్లమునందు నొక్క తరియూహను చేయగ నంచితంబుగా
చెల్లదటన్న మాటలిక చెల్లవయా! మన యంత్ర రాజ్యమం
దల్లియు జూపిరే గణన యంత్రమునందున కాన సెత్తరిన్
పల్లమునుండి యెత్తునకు పారు జలంబులు సర్వవేళలన్

దత్తపది: కల్మాడి, రాజా, కనిమొళి, దయానిధి – భారతార్థం.

పూరణ :

**కల్మాడ**ంగను చెల్మిదక్క వలెనే కాంచన్ కురుక్ష్మాపతీ!
తాల్మిన్ గ్రామములైదు నీయమనవే! ధర్మంపు**రాజా**జ్ఞచే
వల్మీకోద్భవుయోగి బాట విడిరావా **కన్మొళీ**లన్ వడిన్
మేల్మేలౌను **దయానిధిన్!** గుణవరున్ మెప్పింప వే ధర్మజున్

వర్ణన : కుర్తాళం పీఠాధిపతి చాతుర్మాస్య వ్రతం
విశాఖ ప్రజలకు వరం.

దేవీభాగవత ప్రశస్త కథనోద్దీప్తంబులౌ శక్తి స
ద్భావంబుల్ నిజ హృద్వనాన సతముం బాటించుచున్ ! యోగిగా
గావం జొచ్చిన దేవతాత్ముడనగా కన్పించు భక్తాళికిన్;
యావన్మాన్యులు కొల్చుచుండ్రు మదిలో నత్యంత భక్త్యున్నతిన్!!

నిషిద్ధాక్షరి : 'మ' అనే అక్షరం రాకుండా తల్లి పాదాల వర్ణన.

అంబికపదాలు కొల్వగ
సాంబునికిన్ దక్కునొక్కొ? సంభావింపన్!
అంబుజ చరణ ద్వంద్వ శు
భంబులకై తత్త్వసిద్ధి భావనబొందన్

న్యస్తాక్షరి : అనంతపద్మనాభునివరించిన లక్ష్మీవర్ణన –ఉత్పలమాల

1వ పాదం 16వ అక్షరం – శ్రీ, 2వ పాదం 8వ అక్షరం– వ,
3వ పాదం 11వ అక్షరం – ల్ల, 4వ పాదం 9వ అక్షరం– భ.

నేలను దాచినట్టి కననేరని పొల్పగు శ్రీలరాశి త
న్నేలిన విష్ణుమూర్తి వనజేక్షణు డీగతి నందజేసెనో
జాలముచేయబోకనది సల్లలితంబుగ భక్తి మార్గమున్
పాలుర పాలుగాక శుభ భావముతోడ వ్యయింప మాన్యమౌ!

తేది: 04 - 09 - 2011.

## వినాయక నవరాత్ర మహోత్సవాలు
## శ్రీ బాల వినాయక యువజన సేవాసంఘం,
మాడుగుల, విశాఖ జిల్లా.

సమస్య :

పాడ్యమి నాటి రాత్రులను భానుని కాంతి వెలింగె పూర్ణమై!

పూరణ :

రాడ్యమ ముఖ్యయోగముల రాజిలునట్టి పవిత్ర దీక్ష ! శ్రీ
రాడ్యుత వైభవమ్ములకు రంజిలి మోక్షమునందగోరి, జ్యో
ర్రాడ్యతి భాతి గొల్వ, కనెరా! హరితేజము, విశ్వరూపమా
పాడ్యమి నాటి రాత్రులను, భానుని కాంతి వెలింగె పూర్ణమై!

దత్తపది : కాజల్, తమన్నా, జ్యోతిక, హంసిక –
వినాయక కళ్యాణం.

పూరణ : స్వామి గణపతి మాలి**కా జల**జమట్లు
నాతి చే బట్టి నం**త మన్నా**థుడనిరి
చేరి **జ్యోతి క**న్నుల నిండ – సిద్ధి, బుద్ధి
విమల **హంసిక** బోలిన గమనలగుచు

వర్ణన : అవధాని ముఖ్యమంత్రైతే పరిపాలన విధానం నేటి
పరిస్థితులననుసరించి

పూరణ : లోకపాలుని బిల్లుకు లోలుడగుదు!
నైకమత్యంపుటాంధ్రమ్మునమర జేతు!
శాంతి సుఖముల ప్రజకెల్ల సౌరుమీర
సకల సౌకర్యముల బుద్ధి సలుపుబొందు

నిషిద్ధాక్షరి : ఉపాధ్యాయ దినోత్సవం

పూరణ : శ్రీ విశ్వ గ్రామంబై
ఠీవిన్ సంపేధ యట్లు టీకంగాంచన్
ప్రావిర్భావము నొందెను
కోవిదు డధ్యాపకేంద్రకులమున ఘనుడై!!

న్యస్తాక్షరి : 1వ పాదం 16వ అక్షరం – హ
2వ పాదం 8వ అక్షరం – స్తి
3వ పాదం 10వ అక్షరం – ము
4వ పాదం 20వ అక్షరం – ఖా

పూరణ :
అరయన్ పద్మని కుంజముల్ శుభలసత్ హస్తాహతిశ్రీలచే
నిరయంబుల్ తగహస్తి చీల్చుననగా నిన్నున్ జనుల్ గొల్వరే
వరవిఘ్నేశ్వరు పేడదేము శుభముల్ ! భాగ్యంబులుప్పొంగగా!
నిరతాశ్రామ నితాంతశాంత హృదితో! నే గొల్తు సచ్చిన్ముఖా!

తేది: 12 - 02 - 2012.

## శ్రీ లలితా పీఠం, లలితా నగర్,
## విశాఖపట్టణం.

సమస్య :

ప్రాణముతీతురేమొ నిజభార్యను గావుముపద్మసంభవా!

పూరణ :

వేణువునూదపెల్వడెడు వేదపుగానముపోలె, కచ్ఛపీ
వీణను మీటుచుండగను, విద్యలతల్లిని దుష్టవర్తనుల్
జాణవటంచు దెప్పుచును చంపగ జూచెదరన్యభాషచే
ప్రాణముతీతురేమొ నిజభార్యను గావుము పద్మ సంభవా!

దత్తపది : కైపు, టైపు, పైపు, రైపు – ఒక వేల్పును స్తుతించాలి.

పూరణ :
నీవిడు ముక్తికై పుడమి నిత్యముభక్తులు కొల్చుచుందురే
రావొకొ! జన్మకీలనివురై పులుపెక్కను వేదనంబుచే
పావనమంత్రమిద్ది పిలుపై పులుగెక్కియు చేరరావె! మా
తావులుదప్పి! నిన్నునొకటై పులకించగశ్రీహరీ! హరీ!

వర్ణన : శ్రీ సూర్యనారాయణ మూర్తిని వర్ణించాలి

పూరణ : అంధత్వము సంధిల్లదు
బంధించదు వ్యాధి సూర్యభగవానుని సం
బాంధమునన్, విలసిల్లగ
బంధువుడై జనులకెల్లబాటను చూపున్

నిషిధాక్షరి : హైందవ ధర్మ ఉత్కృష్టత

పూరణ : గీతాసద్భావంబున్
ప్రాతంచును వాడి కూత పాడియుగా దే
భూతల మందున గాంచిన
ఆతత శ్రీకృష్ణ బోధ ననుసరణంబే!

న్యస్తాక్షరి : 1వ పాదం 9వ అక్షరం – కో
2వ పాదం 14వ అక్షరం – ద్భా
3వ పాదం 14వ అక్షరం – ంధ
4వ పాదం 14వ అక్షరం – క్ష్మీ

పూరణ :

పదసీమన్తనరారు <u>కో</u>మలికి సత్పక్షంబుగా వక్షమా
స్పదమౌతీరున ప్రేమమీరగను స<u>ద్భా</u>వంబుతో నిచ్చి, మా
న ధనుండై వెలుగొందు చుండి శుభబ<u>ంధ</u>శ్రేణియుంగూర్చి యా
మె దయం బ్రోచును భక్తయూథముల ల<u>క్ష్మీ</u>_నాథునట్లున్ సదా!

తేది: 29 - 08 - 2012.

## రేడియో అవధానం
## జ్ఞానవణి FM రేడియో స్టేషన్,
## విశాఖపట్నం.

సమస్య :

భాషకు కీడుచేయుటకు పండితులందరు కూడిరీసభన్

వేషము వేయువారలును ,వేయి విధమ్ముల స్వఛ్ఛమౌ కళా
పోషణచేయు వారలును , ముచ్చట గొల్పెడు ముద్దుగుమ్మలున్
భాషకు స్పష్టతంగనిన భవ్యులు, మాన్య లు నొక్కటైరె; దు
ర్భాషకు కీడుచేయుటకు పండితులందరు కూడిరీసభన్!!

దత్తపది : వడి, చెడి, బడి, జడి – తెలుగు భాషా ప్రాశస్త్యం.

<u>**వడి**</u>యాంధ్రమ్మును మాతృభాషయనగాభావించుచున్ సమ్మతిన్
కడిమిన్ పండితులెల్ల రొక్కటయి,భృంగధ్వానమొప్పన్, <u>**జడి**</u>న్
<u>**విడి**</u>, భాషం దగునట్లు గాచెడి శుభావిష్కారముల్ చేయుచున్,
<u>**బడి**</u>లో బాలలకందినం దెలుగు సాఫల్యంబు చేకూరెడిన్!!

వర్ణన : వచన కవుల గురించి పద్య కవుల స్పందన

గణబద్ధంబగు భావమొక్కటె కదా కావ్యంబునై నిల్చు, త
ద్గుణమున్ మించినదెచ్చటేని గలదే? కూర్మిన్ ధరాచక్రమం
దణగం ద్రొక్కగ నెన్ని ప్రక్రియలు జేయన్, యత్నముల్ వ్యర్థమే!
క్షణమై నిల్చును పద్యసంస్కృతి సదా కైంకర్యమై వాణికిన్.

నిషిద్ధాక్షరి : తెలుగు భాషోద్ధరణలో కవుల పాత్ర?

పూరణ : ఏ దైవంబో కావన్
చేదా! మన దివ్యసాంద్రచేతోమోదం
బై, దినకరులౌ కవులకు
మేదినిలో గాంచ పద్యమే యాయుధమే!

న్యస్తాక్షరి : 1వ పాదం 1వ అక్షరం – న
2వ పాదం 2వ అక్షరం – న్న
3వ పాదం 18వ అక్షరం – యా
4వ పాదం 4వ అక్షరం – ర్య

పూరణ : నన్నపార్యుడు తిక్కనెఱ్ఱన, నాచనల్ ధృతిమీరగా
సెన్నగా కవిసార్వభౌముడు నీశుభక్తుడు పోతనన్
పెన్నిధాన ప్రభంధనాథుడు, పెద్దనాదుల తోడి, యా
మిన్ననార్య మహానుభావుల మేలుగామదిగొల్చెదన్

ఆశువు: తెలుగు భాషా పునరుద్ధరణ

అవధానంబుల వాడవాడలను నిత్యారాధనల్‌చేయుగా
స్తవనీయుంబగు నాంధ్ర సంస్కృతిని వ్యవ్యాప్తమౌ రీతిగా
కవితామాలికలల్లి సత్కవు లలంకారంబుగా పద్యముల్
శివముంగూర్చుచు శుద్ధమానసమునన్ చిత్రించినన్ చాలయా!

తేది: 25 - 08 - 2012.

పదసాహిత్య పరిషత్
పి. ఎన్. ఎమ్. హైస్కూల్,కూకట్‌పల్లి,
హైదరాబాద్.

సమస్య : శివుని పెండ్లి యాడె సీతపేడ్క

పూరణ : మునికి మాటనిచ్చి వెనువెంట పంపగా
దశరథుండు కవల ధనువులిచ్చి
మిథిలకేగి త్రుంచ మృడుని విల్లును లోక
శివుని పెండ్లి యాడె సీతపేడ్క!!

దత్తపది : దడ, దమ్ము, పోకిరి, దూకుడు – దేశ భక్తి.

పూరణ : అమ్మదేశమ్ము గాన భే**దమ్ము** లేదు
కారుపో కిరు ! లార్యులే పౌరులెల్ల!!
రాంధ్రదేశమ్ము మాది! మా దడగకండు!
ఉద్యమంబులవేల దూకుడుగుడింక!

వర్ణన : వినాయకుడు,శివుడు హైదరాబాద్‌లో స్కూటర్ పై వెళ్తూ
ట్రాఫిక్ జాం లో చిక్కుకుంటే స్పందన.

పూరణ : కదలలేక కదులు కారులు బస్సులు
వదలరాని పొగలు వదులుచుండు
మారుమ్రోతలయ్యె హారన్లు గణనాథ!
వెండికొండ మేలు పృధ్వి కన్న!

నిషిద్ధాక్షరి : సూర్యుడు కమలాలను వికసింపజేసినట్లు గురువు శిష్యులను తీర్చాలి.

పూరణ : శ్రీ భాస్వత్ వి నభాంతర
లాభంబును కూడ మేధరా కన ఛాయా
వైభవయుతుడగు ; ధరణిన్
శోభను గూర్చంగ గురుడు సుచ్ఛాత్రులగున్

న్యస్తాక్షరి : నాలుక మంచి మాటలు పలకాలని దంతాలు కోరుట–ఉత్పలమాలలో.

1వ పాదం 2వ అక్షరం – ంత
2వ పాదం 6వ అక్షరం – జౌ
3వ పాదం 10వ అక్షరం – వి
4వ పాదం 3వ అక్షరం – ము

ఎంతటి మాటనోటికది యేగతి వచ్చిన పల్కబోకుమా
కొంతవిచింత నౌదలను గూర్చి వచింపుము జిహ్వకామిణీ!
వింతయదేమొకానినువు విప్పిన నోటిని మాకు దెబ్బలా
నంతము చేయకమ్మ మము, నక్కున జేర్పపె దంతకూటమిన్

ఆశువు:
బాల్యమునుండియుంబడిన బాధలన్నియు గుండె దాచుచున్
హల్యముజేయ దేశమునహంకృతి జూపెడు శ్వేత సూకరాల్
బల్యత కూలిపోవగను భైరవుడై తగ నిల్చి ఛాతి పై
శాల్యము జూపి నట్టి గురు సన్నుతి జేసెద టంగుటూరి నిన్!

తేది: 17.09.2012

# స్నేహసంధ్య,
# డాబాగార్డెన్స్, విశాఖపట్టణం.

సమస్య : ఎరుక గలుగు వాని తరుమ వలయు

పూరణ : దేవభాషయందు దీధితన్ నారాయ
ణుండుహితముజెప్పె దండిగాను
బ్రతుకుకొఱకు దప్ప పరికింప, నతియైన
ఎరుక గలుగు వాని తరుమ వలయు!

దత్తపది : సీత, లత, మాత, పిత –మహిషాసురమర్దిని వర్ణన

పూరణ : కా<u>ల త</u>న్వియగుచు కడతేర్చ దుర్జనున్
ధర్మమూర్తి బా**<u>పిత</u>**ప్పులెల్ల
**<u>మాత</u>**మహిషు జంపి మహిమమ్ము జూపెగా
**<u>సీత</u>**వోలె నసుర ఘాతియయ్యె !

వర్ణన : స్నేహ సంధ్య పురోభివృద్ధి

పూరణ: వృద్ధాప్యమునన్ తోడుగ
సిద్ధతమాహార భవ్యస్నేహంబమరన్,
బద్ధత నలరారుచును, త్రి
శుద్ధిగ నీ స్నేహసంధ్య శుభముల్ పడయున్ !

నిషిద్ధాక్షరి: సమాజంలో వరిష్ట పౌరుల పాత్ర....

నిషేధం:- 1 వ పా॥ లో త, 2వ పా॥ లో ప,
3వ పా॥ లో న, 4వ పా॥ లో మ.

గుణ కీర్తి ధరుల వోలెన్
రణముల్ గృహమందు లేక రాగము నిండన్
ఫణిశాయి జపముచేయుచు
ఋణ బాధ్యత తీర్ప సతత హిత పథమబ్బున్!

న్యస్తాక్షరి : రుక్మిణీ కల్యాణం

1వ పాదం 9వ అక్షరం – మ
2వ పాదం 13వ అక్షరం – కు
3వ పాదం 6వ అక్షరం – డు
4వ పాదం 4వ అక్షరం – హ

ఘనుడగు భూసురుండు మన కార్యము దీర్పగ చేరెనో! ఘనా
ఘనమును బోలువాడు, చెలికాడు కుకాంతగనెంచునేమొ, నీ
శునికిని తోడునైన శివ సూనృత భామిని గాచునో ? యనున్
కనుల ప్రగాఢ బాష్పములు గ్రమ్మగ రుక్మిణి యార్ద్రచిత్తయై!

ఆశువు : స్నేహ సంధ్యకు శుభాశీస్సులు

అరువది యేండ్లు పై బడిన అమ్మలు నయ్యలు స్నేహ సంధ్యలో
విరిసి, పరోపకార గుణ వృద్ధ జనాశ్రయ మందు నెమ్మదిన్
కరుణయు, శాంతియుంగలిగి కల్మష మింతయులేని జీవనం
బరయుగ పొందునట్లువని యాయుమ శాంభవి ప్రోచుగావుతన్!

తేది: 28 - 10 - 2012.

శ్రీ శివాలయ ప్రాంగణం
కె.కోటపాడు దరి, మేడిచర్ల గ్రామం
(కీ.శే. శ్రీమతి రాంభట్లవిశాలక్షి గారి స్మారక సభ)

సమస్య: పరతంత్రము మేలుగాదె భరతావనికిన్!
పూరణ: నరులను హింసించెనుగా
పరతంత్రము; మేలుగాదె భరతావనికిన్
ధరనేల స్వీయరాజ్యము,
తరతరముల సంస్కృతీ పతాకంబెగురన్ !

దత్తపది: తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ పదాలతో భారత
దేశం గొప్పదనం వర్ణించాలి.

పూరణ: **ఉత్తర**మున హిమగిరులున్
తత్తరపాటింతలేక **దక్షిణ**మందున్
పొత్తై **తూరుపు, పడమర**
నుత్తమమై వార్ధి చెలగ నొప్పున్ కీర్తిన్ !

వర్ణన: బాబు, షర్మిలల పాద యాత్ర ఫలితం.

పూరణ: అరుగనరుగనరుగు తిరుగుళ్ళ పాదాలు
శక్తికలుగదే ప్రసంగములను
ఓటు వేయువానినూహింప శక్యమా!
షర్మిలమ్మ, బాబు చాలునింక.

నిషిద్ధాక్షరి: మహాశివుని స్తోత్రం

పూరణ: శ్రీనీయందున్ తీక్ష్ణ
మై మ్మనా! ఓసారిదేవ మమ్ముం జూడన్
ఏ నిన్ను ప్రార్థనమ్ముల
మేమున సంసారమీద మృడకీర్తింతున్ !

న్యస్తాక్షరి : 1వ పాదం 10వ అక్షరం – ఉ
2వ పాదం 11వ అక్షరం – మా
3వ పాదం 15వ అక్షరం – ప
4వ పాదం 20వ అక్షరం – తి
చంపకమాల పార్వతీ కళ్యాణం.

పూరణ:
మరుని ప్రభావమొప్పగనుమాసతి ఘోర తపంబుచేసి, తా
మరలను బోలు కన్నియ క్షమాన్వితయై! మనమందు కాంక్షతో
హరునకు సేవ చేసెను శ్రమాశ్రితయై! పరితోషమొందగా
హరుడు వరంబిడెన్ పరిణయాకృతి మేమునసాము ప్రీతితో !

ఆశువు: దసరా రోజుల్లో జంతువుల విలాపం

అజాదులెల్ల నక్కటా యటంచు బాధదెల్పవే
ప్రజా ప్రయోజనార్థమంచు ప్రాణముల్ త్యజించుచున్
నిజానిజంబులెల్ల దైవ నిశ్చితంబు లయ్యహో
విజాతి జీవహింసమాని ప్రేమ తోడ సాకుడీ!!

తేది: 14-11-2012

## బాలల దినోత్సవము
## వడ్డాది, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల.

సమస్య:
మేకలమూకలున్ చెలగి మేసెను సింహపు మాంసఖండముల్

పూరణ:
కాకలు తీరినట్టి యొక గ్రావముబోలు గజమ్ము తోడ, నే
కాకిగ నున్న కేసరి యెకాయెకి పోరుచు నేల గూలగా
నాకలి దీర్చుకోదలచి యా యెడ పొంచిన క్షుద్ర జీవన
మ్మే – కల మూకలున్ చెలగిమేసెను సింహపు మాంసఖండముల్

దత్తపది: కారు, బస్సు, సైకిలు, రైలు పదాలతో కీచక వధ,
– మత్తేభంలో.

పూరణ:
కనగాభీకర సంగరమ్ము జరుగంగా కారుమబ్బులవలెన్;
హననంబొందొంగ కీచకుండు వరభీమాంభశ్శుభ శ్రీకృతిన్
ఘనమౌ నర్తనశాలలో నుబికె రక్తంబెంచ నేరై! లుగన్
కినుకన్ చేతులు బెల్చనంగ గొలుసైకీల్కీల్మనెన్ భీముచే!

వర్ణన: వరద భీభత్సం–నష్టం
పూరణ:

గంగమ ! కోపకీలలను కన్నుల గానక నేలనుండెనో!
సంగమమెంచెనేమొ! ఘనసాగర రాట్సుఖ సేవచేయుగా!
బెంగది యేలనయ్య మనవిన్ మనమోతరి చేసినన్ ! శివా,
భృంగగణాధినాథులకు, విష్ణునికిన్ శమియించునయ్యరో!

నిషిద్ధాక్షరి : సరస్వతీ కరుణ విధ్యార్థులపై – ర మధ్యస్త పదాలు లేకుండా అనగా భారతీ,శారదా,సరస్వతీ పదాలు రాకుండా.

పూరణ : శ్రీవాణీ!విద్యార్థి
దైవతమై శ్రేష్ఠమైన స్థైరమునిమ్మా
భావించెదమానసమున
సావిత్రీవేదమాత !శర్వాణి!నినున్

న్యస్తాక్షరి : ఉత్పలమాలలో పిల్లల పొట్ట – నాగులపుట్ట వర్ణన

1వ పాదం 10వ అక్షరం – నా
2వ పాదం 11వ అక్షరం – గ
3వ పాదం 13వ అక్షరం – రా
4వ పాదం 17వ అక్షరం – జు

నాగుల పూజ చేయుట య<u>నా</u>దిగ వచ్చెడు సంప్రదాయమౌ
సాగుచు నా విధిన్ మనము సౌ<u>గ</u>ము మార్గమునెంచి సర్వదా
వేగమె పాల్గొనన్ చవితి వేడుక <u>రా</u>జిలు, వృద్ధి జెందగా
రోగము లేక గావుమము లోకహితైషిణి మో<u>జు</u> దీరగన్!!

తేది: 06 - 12 - 2012

## బ్రహ్మశ్రీ వాడరేవు సుబ్బారవు, మధురవాణి దంపతుల వైవాహిక స్వర్ణోత్సవం

ప్రత్యంగిరా దేవి పీఠ ప్రాంగణం, కొత్తపేట, హైదరాబదు.

సమస్య:
హనుమత్పుత్రుడు భీష్మపుత్రిని వివాహంబాడె దీవించుడీ

కనగా నుద్వహమంచుఁ బిల్వ ఁబనిచెన్ గ్రామప్రజానీకమున్
మనవారద్భుతమట్లు నాటకములన్ మాన్య ప్రవేషంబులన్
కనిపించుం గద యాంజనేయుడొకడై, కాడీతడే భీష్మ? డీ
హనుమత్పుత్రుడు భీష్మపుత్రిని వివాహంబాడె దీవించుడీ!!

దత్తపది: రాముని, భీముని, సోముని, కాముని. స్వార్థత్యాగం – కందంలో పౌరాణికంగా.

హంస డిభకోపాఖ్యానం:

లే <u>రాముని</u> సాటిలలో
ఔరా! యా <u>భీము ని</u>త్య హ్లాదాన్వితునిన్
చేరిరి దుర్వా<u>సో ముని</u>
నేరక దోషలము<u>కాము ని</u>జమని యనుజుల్!!

వర్ణన: స్వర్ణోత్సవ దంపతులను వాణీ బ్రహ్మలతో పోలుస్తూ...

ఉత్తుంగ యశంబు నిడన్
ముత్తైదువ మధురవాణి, ముని సుబ్బారా
విత్తరి స్వర్ణోత్సవమున
చిత్తమ్మున బ్రహ్మ గాదె? శ్రీమన్మతియై!!

నిషిద్ధాక్షరి:
ప్రపంచం అంతం కాకూడదని లయ కారకుడకు వినతి.

శ్రీశ్రీపై విఘ్నంబుల్
భూశ్రేయోరామ దేవ! పోవగ నిన్నున్
ఆశ్రిత జనులర్థింతురి
స్వాశ్రయమున నీ యుగాంత శాపము తొలగన్!!

న్యస్తాక్షరి: ఆంజనేయునుడు – సాగర లంఘనం. ఉత్పలమాలలో.

1వ పాదం 1వ అక్షరం– శ్రీ, 2వ పాదం 11వ అక్షరం– హ
3వ పాదం 9వ అక్షరం– ను, 4వ పాదం 8వ అక్షరం– మ.

<u>శ్రీ</u>కరుడైన రాముని సుశీల మనంబున సంస్తుతించుచున్
సాకృతినొక్క కొండవలె సా<u>హ</u>సియై హనుమంతుడంత, తా
నేక బిగిన్ బలంబున<u>ను</u> హేల! విహాయస వీథి జేరి, రా
మా కనుమంచు! క్షేమ<u>మ</u>ని మాత ధరాసుత సెంచి దూకెనే!!

# సమస్యలు - దత్తపదుల అభ్యాసం

(ఆకాశవాణి, దూరదర్శన్ మొదలైన మాధ్యమాలలోఇవ్వబడినవి)

దత్తపది: పెజ్జు, బొజ్జ, ఒజ్జ, గుజ్జు – గణపతి స్తవం.
పూరణ:

రాటపాతితి పెజ్జు నీవని రత్నశాలను వేయగన్!
తాటి కమ్మలు పైన పేర్చితి దారి చూపవె ఒజ్జపై!
పాటవంబుగ బొజ్జ గణ్పతి వంటకమ్ముల వండితిన్!
పేటలందున తారసిల్లిన పెల్గ గుజ్జును తెచ్చితిన్!

దత్తపది: వర్గ, భర్గ, సర్గ, దుర్గ. – దుర్గా స్తుతి.
పూరణ:

భార్గవీ నవ రాత్రులందున భర్గ పత్నిని కొల్చెదన్
వర్గభేదము లేక జేసెడు భక్తి పూజలు నీకుయున్
మార్గ దర్శివి! భూమియందున మల్లిఖార్జునసర్గపై
దుర్గ! పార్వతి! శాంభవీ! ధరదుష్టనాశిని మ్రొక్కెదన్!

మరియొక పూరణ:

భక్త వర్గము వేచి యున్నది భైరవీ కడు భక్తితోన్
శక్తి శంకరి దర్శనమ్మిడు ఛండి కాళిక దుర్గపై
భక్తులైతిమి ముక్తినిచ్చెడు భర్గ పత్నికి భక్తితోన్
శక్తి శంకర సర్గమైతివి శాంభవీ భువనేశ్వరీ.!

దత్తపది: పస్తు, శిస్తు, గీస్తు, క్రీస్తు. – గాంధితాతను వర్ణించాలి.

పస్తులుండిన నుద్యమమ్మున భారతీయుల జేర్చి, శా
శిస్తు చేసెను శాంతి యుద్ధము జేరనీయక నీచులన్
ఆస్తిగీస్తులు తెల్లవారల కందకుండగ చూచుచున్
క్రీస్తు వోలెను గాంధి తాతయు కీర్తినొందెను ధారుణిన్

దత్తపది: వేప, చింత,మామిడి, పనస. – వృక్ష సంబంధ అర్థం రాకుండా అడవిని వర్ణించాలి.

కానవే పలు యౌషధమ్ముల కాన్కలిచ్చు మహాటవుల్!
వానలన్ కురిపించి చింతల పారద్రోలును కానలే!
దాన గోపన సహ్య జీవన దర్శనీయమరణ్యమా!
మానవాళి నివాళి నీకు నమామి డింభక మాత్రుడన్!!

సమస్య: సారా తెమ్మనె రాఘువుండు హనుమన్! సంరంభమేపారగన్.

పూరణ:

పోరారమ్మని వాయు వేగమున తా ప్రోత్సాహమందివ్వ! గం
భీరాకారము దాల్చి తెచ్చి నగమున్ మింటన్ క్షణంబాగినన్
లేరే నీ సరి వీరులీ ధరణిలో శ్రీ రామ హృద్పద్మ వా
సా! రా! తెమ్మనె రాఘువుండు హనుమన్ సంరంభమేపారగన్!!

సమస్య: తొగలు వికసించె కొలనులో పగటివేళ!

పూరణ: చూడ నావేళ సంపూర్ణ సూర్య గ్రహణ
మబ్బ! నల్దెశల్ చీకటు లావరించె!
చుక్కలొప్పెను గగనాన నక్కజముగ
తొగలు వికసించె కొలనులో పగటివేళ!

సమస్య: దమ్ముబట్టిన మోదమబ్బును ధైర్యమబ్బును ధారుణిన్!

పూరణ:

నమ్మబోకుము నేటి విద్యల నవ్య రూప విలాసముల్
సొమ్మునీయ వశమ్ముకాగల చోద్యమబ్బెను విద్యకున్!
తమ్ముడా కలికాలమందున తప్పులేదుర! మాన్య పే
దమ్ము పట్టిన మోదమబ్బును ధైర్యమబ్బును ధారుణిన్

సమస్య: తరువులు కూల్చి వేయవలె ధాత్రి జనాళి సుఖాభివృద్ధికై

పూరణ:
ధరనొక చక్రవర్తి రహదారుల ప్రక్కన చెట్లు నాటగన్;
మరియవి నేడు జీర్ణమయి మానవ కోటికి చేటుగాగ నా
తరువుల గూల్చి వేయవలె; ధాత్రి జనాళి సుఖాభి వృద్ధికై
విరివిగ క్రొత్త మొక్కలను వీధుల నాటుడు విశ్వమంతయున్!!

సమస్య: విద్యాగంధము లేనివారె కలిలో విజ్ఞానులున్ తాత్త్వికుల్!

పూరణ:

విద్యాబుద్ధులు కల్గియున్న నిలలో విత్తమ్ములేకున్నచో
సాధ్యంబేమియు గాదు ! సత్యమిది యే సర్వంబిదే లోకమం
దుద్యోగాలను కూర్చుంచుండు ధనమే యుర్విన్ సదా దైవమౌ;
విద్యా గంధము లేనివారె కలిలో విజ్ఞానులున్ తాత్త్వికుల్!

సమస్య: విస్కీ బాటిలు విష్ణుమూర్తి తెరిచెన్ ! విశ్వేశ్వరుండూయసెన్!!
పూరణ:

ఆస్కారమ్మని నాటకాన వడిగా నా విష్ణు రుద్రాదులై
మాస్కుల్ దాల్చిరి తాగుబోతు నటులున్ – మైకంబుతోనూగుచున్
కాస్కో మంచును జూపినారు ప్రతిభన్ కాసేపు! యాపై నహో!
విస్కీ బాటిలు విష్ణుమూర్తి తెరిచెన్, విశ్వేశ్వరుండూయసెన్!

సమస్య: వనమా! సాహమింత చెల్లదు సుమా! బాగోగులూహింపుమా!

పూరణ:

వినుమా పుత్రుల తోడ నీ జరిత గావించెన్ గదా ప్రార్థనల్
వనమున్ గాల్చక గావుమా కరుణ నీపక్షిన్ సదా బ్రోచుమా
అనిలా! ఖాండవమున్ వడిన్ విడువుమా! యాక్రందనాలించి! పా
వనమా? సాహమింత చెల్లదు సుమా! బాగోగులూహింపుమా!

సమస్య: ఎలుకను గని పిల్లి పరువులెత్తెన్ ! భీతిన్!
పూరణ:

అల వెంబడించెనొకతరి
యెలుకను గని పిల్లి; పరువులెత్తెన్ భీతిన్
కలుగున దూరసెలుకయు –
కలియుగమున కష్టములిటు కలుగుచునుండున్!!

సమస్య: గణపతి గని ఎలుక దూరె కంప్యూటరులో!

పూరణ:

గణపతి యను మార్జాలము
తినడానికి తిండి లేక తిరుగుచునుండన్!
కనపడినన్ చావని, యా
గణపతి గని ఎలుక దూరె, కంప్యూటరులో!

సమస్య: అద్దమ రేయి సద్దుమణగంగను – గంగను ముద్దులాడెడిన్!

పూరణ:

ఇద్దరు భార్యలున్న పరమేశుని మేనున కర్ధభాగమై
పెద్దది యైన పార్వతియె వెంటను వచ్చును యేడకేగినన్
నిద్దుర పోవుచుండగను, నేరుగ పార్వతి కళ్ళుగప్పి, తా
నద్దమ రేయి సద్దుమణగంగను –గంగను ముద్దులాడెడిన్!

దత్తపది: దాహము, దేహము, మోహము, స్నేహము.
(కాఫీ పానీయ వర్ణన)
పూరణ:

దాహమున్ దరి చేరనీయదు త్రాగినంతనె కాఫి,వ్యా
మోహమున్ కలిగించు నిత్యము ,మోజు తీరదు గాక,సం
దేహమున్ విడనాడి త్రాగుము దివ్య మౌషధమీయిలన్
స్నేహమెంతయు పెంచు నీజన జీవనంబున ప్రాణమై!

సమస్య:
కారమె మూలహేతువు జగమ్మున తీయని హాయినింపగన్!

పూరణ:
పోరును చేయుచున్ జటిల పోకడ తోడుత నుగ్రవాదులై
వేరగు భావముల్ కలిగి, భేదము చూపెడు వారలొక్కటై
భారత దేశపౌరులను భావమునిండగ నైకమత్య సం
స్కారమె మూలహేతువు! జగమ్మున తీయని హాయినింపగన్!!

దత్తపది: శరణము, మరణము, వరణము, కరణము –మరణ వేదన.

పూరణ:
**శరణము** వేడెదన్ హరిని స్వర్గ సుఖంబులు నాకు గల్గగా
**మరణము** పొందగా తరుణమైనను దేహమునెంత వీడి పో
**వ – రణము** చేయకన్ వడిగ భక్తిని చేసెద ముక్తి స్వీ
**కరణము** బంధు ప్రీతి విడి; కాలమెదుర్కొన సాధ్యమే యిలన్?

సమస్య: పాలను బడ్డ మనుజునకు ప్రాణము బోవున్

పూరణ: పేలకు పేలుగనప్పులు,
చాలక వ్యసనములకు దిగజారిన గానీ!
మేలగు నొక్కొ? మనస్తా
పాలను బడ్డ మనుజునకు ప్రాణము బోవున్!!

సమస్య: జమ్ము వమ్ము కాదులే నిజమ్ము సొమ్మునమ్ముమా!

పూరణ:
అమ్మయే మహీతలమ్మునందు దైవమంచు – తా
నమ్మినట్టి 'గరికపాటి' నవ్య కవన దక్షతన్!
సమ్మదమ్ము కూర్చు చుండు శారదా సుపుత్రుడా
జమ్ము ! వమ్ము కాదులే నిజమ్ము సొమ్మునమ్ముమా!

సమస్య:

రణముల్ మేలగు మీకుమాకునిక ప్రారంభింపుడీ సత్కవుల్

పూరణ:
అరయన్ భాషలనన్నిటన్ తెలుగు పద్యంబే కదా మిన్నయౌ!
వరమౌ నందవధాన ధోరణియు నా వాగ్దేవికిన్ భూషయై!
పరమోత్కృష్ట కవిత్వ తత్త్వమిదియే! పాండిత్య మేపార ధీ
రణముల్ మేలగు మీకుమాకునిక ప్రారంభింపుడీ సత్కవుల్

సమస్య: కారము కంటె తీయనిది కల్గసె లోకమునందు జూడగన్
పూరణ:

సారము లేని శుష్కగుణ సాగరయాత్రగ మారుచున్న సం
సారము నీదుటే మిగుల సాహసమై కనపట్టు చుండ – ని
ష్కారణ వైరముల్ తొలగి కార్య జయమ్మను చిన్ని కోర్కె సా
**కారము కంటె తీయనిది కల్గసె లోకమునందు జూడగన్**

భారత దేశమందున నుపాధికి లోపము లేక పోయినన్
'ఫారెను' పోయి డాలరులు బాగుగ బొందగ వచ్చునన్న పెన్
గోరిక తీర్చుకో దలచు కొందరికిన్ 'నభయానపాత్ర' ఝం
**కారము కంటె తీయనిది కల్గసె లోకము నందు జూడగన్**

దత్తపది: కర్ణ, ద్రోణ, కృప, భీష్మ (రామాయణార్థం)

అంబుధిన్ చిరు <u>ద్రోణ</u>మట్లుగ నాంజనేయుడు దాటి, తా
కుంభినీ సుత జూచి ముద్రిక గుర్తుగా <u>కృప</u> గైకొసెన్!
కుంభ<u>కర్ణ</u> విభీషణాదుల గూడి రావణుడుండగా
శంభుచాపము ద్రుంచు <u>భీష్మ</u>క శక్తి రాఘవుడే యసెన్!!

సమస్య: కలువ వికసించె సూర్యుని కరము సోకి!

పూరణ:

మౌని దుర్వాసు డొసగిన మంత్రమహిమ
కుంతిభోజుని గారాల కూతు మోము-
కలువ వికసించె, సూర్యుని కరము సోకి!
కవచ కుండల మండను కర్ణు గనియె!!

సమస్య: సంపదల చేత నరుడు మోక్షమ్ము గనును

దానము లనేకముల జేసి ధర్మగతిని
నీతిఁ దప్పకఁ జరియించి నియమమొప్ప
దైవ చింతన పరతను తనరు - పుణ్య
సంపదల చేత నరుడు మోక్షమ్ము గనును!

సమస్య: కలుషములఁ బాపు గంగయే గరళమయ్యె

అక్కటా లోకమందెన్ని చిక్కులొక్కొ?
తలప జీవికి ప్రాణమ్ము నిలుపుకొనగ!
జంతుమానవ వ్యర్థ దుస్సంగమమున
కలుషములఁ బాపు గంగయే గరళమయ్యె!

సమస్య: వైరి పాదములకు వందనములు!

శౌరినాశ్రయింప సౌరి భయముఁ దప్పు
నేరికైన భక్తి పారగులకు!
తన్మయత్వమమర తగఁ జేయుడీ – కంస
వైరి పాదములకు వందనములు!

సమస్య: తల్లిమాట వినుట తప్పు గాదె?

ఈర్ష్య పిక్కటిల్ల నింతి కద్రువ – నాగ
మాత – వేడుకొనగ మత్సరమున!
వినగ సర్పజాతి, వినత దుఃఖిత యయ్యె;
తల్లిమాట వినుట తప్పు గాదె?

సమస్య: మాటఁ దప్పువాడె మాన్యుడగును!

ఎరిగి వేయునొక్కొ? యెరుగక వేయునో?
"ఓటు" ప్రతిఫలాన కోటువడక!
నేతలందు నీతి నియమంబుల న్వీడి
మాటఁ దప్పువాడె మాన్యుడగును!

సమస్య: శ్రీశ్రీకిన్ విశ్వనాథ శిష్యుండాయెన్!

ఆశ్రిత జన రక్షకుడై
స్వాశ్రయ జన శ్రేయమెంచు సాత్వికుడైనన్
మిశ్రిత గరళ సుధా గళ
'శ్రీశ్రీ'కిన్ విశ్వనాథ శిష్యుండాయెన్!

సమస్య: చెడు పేరున్నది మిత్రమా! ప్రజలలో శ్రీశ్రీ కవిత్వానికిన్

పిడుగుంబోలు కవిత్వ తత్త్వ  రచనా విష్కార ప్రస్థానముం
నడిపించెన్ తన భావజాలములతో నవ్యాంధ్ర సాహిత్యమున్;
నిడుబాటన్ చని నాటి యభ్యుదయమున్! నిత్యత్వమింపార గాం
చెడు పేరున్నది మిత్రమా! ప్రజలలో శ్రీశ్రీ కవిత్వానికిన్!!

సమస్య: బంభర తతి రంభ నుతికి పాత్రంబాయెన్!!

అంభోధీ రుహ సుధ వి
శ్వంభరలో దవ్వకూర సమమని పంక్తిన్
'శంభో' యని తిని కవికుల –
బంభర తతి – 'రంభ' నుతికి పాత్రంబాయెన్!!

# ఆశువులు

## ఆంజనేయస్తవం

అంజనీ గర్భాన అనిలాత్మజుండవై
ప్రభవించి వేంకట పర్వతమున!
సకల విద్యల నేర్చి సంవిదాఢ్యుడవైతి
సూర్యదేవు గడ శుశ్రూష జేసి!
సుగ్రీవ వరుజెంత శోభిల్లి మంత్రివై
అతిబలశాలివే! నతుల గొనుమ!
రామ కార్యములందు రాజిల్లి దూతవై
రాక్షసాంత! రమ్య చరిత!

జలనిధిన్ దాటి సీతమ్మ జాడ దెలిసి,
అకట! సౌమిత్రి మూర్ఛిల్లనాదుకొనిన
దేవదేవ! చిరంజీవ! దిక్కునీవ!
కరుణతోగాచి బ్రోచి – నన్ కనుమ హనుమ!

## తిరుమల స్తోత్రం

ఏ కొండపై కాలు నిడినంత మాత్రాన
జన్మ జన్మల కల్మషములు తొలగు!
ఏ మహీధర శోభనెన్నుట చేతను
సర్వ సౌభాగ్య సద్సంపదమరు!
ఏ కొండ నెక్కుట నీ యిల వేవేల
అశ్వమేధంబుల యాగ ఫలము!
ఏ గిరీంద్రము కీర్తి ఎపుడును కొనియాడ
అష్ట సిద్ధులును, సంతుష్టి కలుగు!

అట్టి వేంకటగిరి వాసు డాదిశేష
శయనుడైనట్టి శ్రీహరి! చక్రి ! పాద
పద్మముల జేరి ప్రార్థింతు పరమ భక్తి!
నెంతు సతతమ్ము ! పూజింతు స్వాంతమందు!!

## సింహాచల చందనోత్సవం

చందనోత్సవ వైభవమ్మున జాతరన్ జనులందరున్
సుందరా! హరి! వందనమ్మని చూడగన్ నిజ రూపమున్
వందలాదిగ చేరరే మరి భక్తులెల్లరు కొండ పై
డెందముల్ పులకించగా గరిడీల త్రిప్పుచు సాగరే!!

## శ్రీవేంకటేశ్వర స్వామి

ఏడు కొండల నెక్కి వచ్చెద హే హరీ పరమాత్ముడా!
వేడు భక్తుల గోడు దీర్చెడి వేంకటేశ్వర ప్రోవుమా!
పాడు చుంటిని నీదు గీతిక, పద్యముల్ హరి నిత్యమున్
వేడుకొందును నిన్నె దైవమ! వేగమే కరుణింపుమా !

## శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామి, శ్రీలలితాపీఠం, విశాఖపట్నం.

అతి మాధుర్య కవిత్వపూజనముచే నార్యాకృపంబొంది, భా
రతిసేవించె వధానసూనముల నశ్రాంతశ్రమం జేసి, యా
శ్రితమందార యతీంద్రునిన్, బుధుని, శ్రీ సిద్ధేశ్వరానంద భా
రతి పాదంబుల నాశ్రయింతునొగి సర్వార్థ ప్రభాశోభకై!!

పూర్వ జన్మ విశేషరాశి నపూర్వమౌగతి తెల్పుచున్
సర్వభక్త జనంబుగాచెడు సంయమీంద్రుడ వీవెగా!
నిర్వచింపనసాధ్యసిద్ధుల నెన్నొగొంటివి; సాహితీ –
సార్వ భౌమ! తలంతు! నైష్ఠికశక్తిసాంద్ర! మనంబునన్!!

జ్ఞాననిధాన! నిర్జరగణానిశరక్షిత దివ్యకాయ! స
మ్మానధురీణ! నుత్య భవమానిని సచ్చరణాంబుజాతముల్
మానస మందునిల్పి, శుభమంత్రములన్ సతతంబుగొల్తు వో
ధ్యానసమృద్ధయోగి! యవధాన సరస్వతి! మిమ్ము నెంచెదన్.

బృందావనంబున వేంచేసియున్న శ్రీ
రాథాంబ మంత్ర, దర్శనము లీయ
నా వేల్పుకై భక్తి గావించె నద్భుత
వ్రజభాగవత మహాగ్రంథరచన!
వజ్ర వైరోచని భద్రాకృతి సతము
రక్షయై నిలుచు వరంబు నీయ
వేయి పద్యంబులన్ విరచించి యర్పించె
నమ్మకు స్తుతికావ్యమనెడు రీతి!
త్రిపురసుందరి, తార, రేణుకా దేవత
ల్మంత్రదీక్షల యందు మహిమ జూపి!
ప్రియమునన్ సిద్ధేశ్వరీమాత యే పిల్చి
కుర్తాళపీఠ సద్గురుని జేసె!

ధ్యాన వేళను మాతంగి శ్యామలాంబ
నినద దివ్య విపంచికా స్వనము వినిచె!
గగనమార్గంబు దిగివచ్చి కాళికాంబ
యిష్టసేవల నెల్ల చేయించు కొనియె!!

నిఖిల నిర్జరనివహ సందీప్త చరిత!
అఖిల పండితషండ సమార్చితార్య!
శిష్యసేవిత! రిపుషట్కజిత! విధాత!
భక్తవినుత! సిద్ధేశ్వరస్వామి నతులు!!

## శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి, శారదాపీఠము, చినముషిడివాడ.

శారదాపీఠంపు సారథీ! భారతిన్
నియమ నిష్ఠలతోడ నిలిపి గొల్చి,
అద్వైత సిద్ధాంత విద్వద్విభుల్కంక
రాచార్య శిష్యులై రథ్య చూపి,
భక్తి మార్గమునందు శక్తిని సేవించు
శ్రీ స్వరూపానంద స్నిగ్ధకీర్తి
వేద విద్యల నేర్పి విజ్ఞానమందించి
జనుల శ్రేయము నెంచు సంయమీంద్ర!

చిన్నముషిడివాడ శ్రీ శారదాపీఠ
సిద్ధ యోగి వర్య! స్థిర వదాన్య!
వేద రక్షకుడవు! వేవేల నతులివే
అందుకొనుచు సేసలందజేయు!!

# భాగ్య నగర వర్ణన

చిలుకూరు వేంకటపతీ!
విలసిల్లగ జేయు బుద్ధి – విజ్ఞతలలరన్
తలచెద ప్రతి దినమున మది
నిలకడతో కావ్యమొకటి నీకిడుదునయా!

తెల్లని పాలరాతిపయి తేజము నందిన దివ్య రూపమై
యెల్లరు చేతులెత్తి నిను హే పరమాత్మ యటంచు మ్రొక్క, నీ
యుల్లమునందు భక్త తతినుత్తమ మంచును నిల్పువాడ! సం
ఫుల్ల దయాసుశోభనిఁ క పొల్పుగ భాగ్యపురంబు గావవే!

చిలుకూరు నొక ప్రక్క కలియుగ దైవమ్ము
శ్రీహరి వెలసిన క్షేత్రమిద్ది!
బాసర నొకప్రక్క భారతీ మాత తా
నాశీస్సులందించు నవని యిద్ది!
భూమీశు తానిషా భువి నేలెనిచ్చట
రాజకీయములెల్ల రాజు నిచట!
బోనాల పబ్బంబు గానవచ్చునిచట
గాలి పటముల సంగ్రామమిచట!

తెలుగు చిత్ర సీమ వెలుగులందిన సీమ!
బౌద్ధ నిలయమీ ప్రసిద్ధ పురము!!
నాంధ్ర రాజధాని! యనగ పేరును గన్న
భాగ్యనగర కీర్తి పలుక వశమె?

## విజయనగర వైభవం

కం ॥ శ్రీ పూసపాటి వంశ
స్థాపితమౌ విజయ నగర సంస్థానమునన్
రూపొందిన చనుదోయిగ
కాపురమై యుండె వాణి కలకాలముగా!

## విజయనగరముతో నా అనుబంధం:

సీ ॥ యజ్ఞమ్ముచే సోమయాజియై ముత్తాత
తరియించె నీనేల తల్లియొడిని!
తన చిన్నతనమెల్ల మనగ వేంకట రావు
తాత తండ్రియు నిచట ధన్యుడయ్యె!
పలు విద్యలను నేర్వ పార్వతీశ్వర కవి
మాతాత గారిట న్మసలి యుండె!
తాతా ప్రకాశాది మాతా మహుల్జేరి
కాపురంబుడిరీ గడ్డపైన!

తే.గీ ॥ తరతరమ్ముల మా సన్నిధాన పురము!
విజయనగరమ్ము నెంచగా వేదసమము!
నేటి యవధాన భాగ్యంపు మేటి ఫలము –
నాదు భవితవ్యమునకు పునాది యగును!!

# విజయనగర ప్రఖ్యాతి

సీ॥ నారాయణాఖ్యుండు నడయాడి నట్టిదీ
లలిత కళా ఖేల తెలుగు నేల!
వేంకట రమణీయ వీణా రవమ్మున
వాసి గాంచిన యట్టి వర్ణమాల!
ఘంటసాల తొలుత కంఠమెత్తిన శాల!
కనగ నిచ్చటిబాల మన సుశీల!
సంగీత సాహిత్య సౌరభమ్ముల హేల!
అవధానులకుసెల్ల అవని లోల!

తే.గీ॥. వాయులీనంపు వేంకట స్వామి జోల!
కదలి రేగిన గురజాడ హృదయ కీల!
పైడిమాంబకు నెలవైన పట్టణమ్ము!
విజయనగరమ్ము సురలోక విభ్రమమ్ము!!

# నా దేశం – సప్తగిరి కవిసమ్మేళనం

ప్రీతి దలిర్ప భారత సవిత్రిని దాస్యవిముక్త జేయగా
జ్యోతివలెన్ వెలింగి సహజోజ్వల ప్రజ్ఞ పరాక్రమించి ప్ర
ఖ్యాతి మెయిన్ మహాత్ముడగు గాంధి విజేతగ నిల్చె; దేశమే
జాతిపితా యటంచు ఘన సంస్తుతి జేసి నివాళులిచ్చెడున్!

గుండెల పై గులాబి విరి, గుండెల లోతున దేశ భక్తి యున్
నిండగు మూర్తిమత్వమును, నిర్మల వాగ్ఝరి కూడియున్న మా
పండిత నెహ్రు – ప్రప్రథమ భారతదేశ మహా ప్రధాని కిన్
రెండవ సాటి నాయకుడు లేడిల; వానికి సాగి మ్రొక్కెదన్!!

పాడియు పంటయున్ కలిగి పర్వత పంక్తుల మధ్య భద్రమై
యేడు మతాల వారు పదునెన్మిది భాషల వారు నొద్దికన్
కూడి వసించుచుండిరిట కూరిమితోడ యుగాల నుండియున్
పోడిమి నట్టి పుణ్యతర భూమి కదా! మన భారతమ్మహో!!

వ్యాస జైమిని మౌని ముఖ్యుల వ్రాతలన్ గడిదేరుచున్
హాసపూరిత మోములన్ సరి హద్దులందున పోరుచున్
వాసి గాంచిన వీర సైనిక వాహినీపతులార! మీ
మీసముల్ మన భారతాంబకు మేదురంబగు భాసముల్!!

భారత మాత దాస్యమును బాపి మహాత్ముని పాదముద్రలన్
మీరక పాడిపంటల సమృద్ధిగ పొందుచు షష్టి వత్సరాల్
పౌరసుపాలనా గరిమ వర్ధిలుచున్ గణతంత్ర రాజ్య మే
పారగ వాసికెక్కిన త్రివర్ణ పతాకకు వందనంబహో!!

# శ్రీ టంగుటూరి ప్రకాశం

శా॥ పంజా విప్పె మదాంధ్ర కేసరిదె! దుర్వార ప్రభా భానుడై !
క్రొంజీకట్ల హరింప పేయగను నాంధ్రోద్భూత శ్రేయంబు కై
మంజిష్ఠాన్విత చక్షు యుగ్మభవ శంపా వహ్ని కీలాహతిన్
భంజించెన్ పరదేశ వస్తు ధనువున్! పాశ్చాత్య ధిక్కారమున్!!

సీ ॥ న్యాయ శాస్త్రార్ణవాధ్యయన పారీణత
నతులిత శ్రమజేసి యశముగాంచె!
కర్షకాళి ధర లేఖర్షభశ్రేణిగా
వడి జమిందారీ వ్యవస్థ గూల్చె!
వేంకటేశ్వర విశ్వ విద్యాలయ విధాత
విద్యాప్రదాతగా పేరువడసె!
క్లేశంబులకు నోర్చి కృష్ణా నదిన్ గట్టె
యానకట్ట జనత మానసమున!

తే.గీ. మొదటి ముఖ్య మంత్రిగ రాష్ట్రమున వెలింగె!
గ్రామపోషణ ప్రాపంచికాభ్యుదయము
గా దలచి యెన్నియో పథకముల గూర్చె!
ధైర్య సాహస,సహన మేధాన్వితునిగ!!

సుగంధి.
అంగమంగ మంకితంబహో! మహాంధ్ర సేవకై!
పొంగితీవు గంగవోలె పోరునందు స్వేచ్ఛకై!
టంగుటూరి సింగమా! హఠాచ్ఛలద్భుజంగమా!
మంగళమ్ములందుకొమ్ము మా ప్రకాశ మూర్తివై!!

# తెలుగు భాష

అమ్మ నాన్నల సాటి అనురాగమందించి
మమకారమును పెంచు మాతృ భాష!
శతకోటి అమృతంపు సాగరమ్ముల మించు
మాధుర్య మందించు మాన్య భాష
సర్వాను కూలంపు ఛందమ్ములంగూడి
అందమ్ము నందిన దాంధ్ర భాష!
ప్రత్యక్షరము బల్కు ప్రత్యక్షమౌ ముక్తి!
ఆ వర్ణ మాలయే ఆది శక్తి!

తెలుగు భాష తీపి తెలుపంగ సాధ్యమే?
దాని సాటి గలదె ధాత్రి లోన!
అట్టి తల్లి కెపుడు నంజలి ఘటియింపు
డాత్మశుద్ధి తోడ నాప్తులార!

# నేటి యువత ప్రచండ తాండవం

(పద్య రచన పోటీలలోరాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన పద్యాలు)

ధూమ పానము చేయుచుందురు తోటివారిని కూడుచున్!
ప్రేమ మీరగ మద్యమున్ గొని పిచ్చి గంతులు వేయుచున్!
కాముకత్వపు టంధకారము క్రమ్మి గమ్యము మృగ్యమై
తామసంబున సద్యువప్రభ తప్పు త్రోవల బట్టెనే!

యువత శాంతి దూతలు కావలంటే?

సీ ॥ తల్లిదండ్రుల గాచి తనయింటి బాధ్యతన్
ధర్మ బద్ధులగుచు తలనుమోసి
గ్రామాభ్యుదయముకై,రాష్ట్రాభి వృద్ధి కై
కుల మతమ్ముల పీడ తొలగజేసి
యుగ్ర వాదము త్రుంచి యగ్ర గామిగ నిల్చి
యువశక్తి యేకమై నవనియందు
దుర్వ్యసనమ్ములన్ దుశ్చేష్టలన్ వీడి
విలువల రక్షించి విజయులైన

యువత నిర్మాణమే జాతి భవిత గాన
శాంతి సత్పథ రథము పై కాంతులలర
ప్రగతి సారథులౌచును జగతి యువత
కలసి చైతన్య మూర్తులై కదలిరండు!!

నిదానమే ప్రధానమైన నిత్య నవ్య తేజమై
సదా స్వదేశ సేవకై ప్రజాహితమ్ము గోరుచున్
క్షుధావ్యధన్ తొలంగ జేసి శోభ గూర్చి యవ్వనుల్
వదాన్య శాంతి దూతలౌ యువ ప్రభాప్రపూర్ణులై!!

## నల్లి బాధ

మెత్తని పాన్పుపైన మరి మేలిమి దుప్పటి కప్పినారుగా
నెత్తియు చూడగన్ దిగువనేరుగ నల్లులు దర్శనమ్మిడెన్
బిత్తర పోయితిన్ మదిని భీతియు పుట్టెను నేమిసేతునే
నిత్తరి,నెందు బోయెదను నిద్రయు బట్టదు నీరజేక్షణా!

## గ్రీష్మం:

మలమల మాడ్చు చుండెగద మండుచు నెండలు నేకధాటిగన్
సలసల కాగుచుండెనిల సౌధములన్నియు లోహ మట్లుగన్
విలవిల లాడుచుండెనయ  పేసవి తాపము నోర్వలేకనే
తలుపులు తీయనేరకను దాగొని నెల్లరు దైన్యమొందుచున్

# నాయకుల తీరు

కం. మాకే మీ ఓటనుచున్
మోకాలున మ్రొక్కుచుందు పొల్పుగ ప్రజకున్
యీకాలపు టెన్నికలన్
హా! కాసుల నాయకత్వమబ్బెన్గదరా!

# దోమ

సీ ॥ పల్లె సీమలనైన పట్టణంబులనైన
విరివిగా మశకమ్ము దిరుగుచుండు
పూరిపాకలనైన, పుత్తడిండ్లను గాని
విరివిగా మశకమ్ము దిరుగుచుండు
జాతివర్గములన్న నీతి యేమియులేక
కులమతంబుల లింగ కొలత లేక
పేద ధనిక యన్న భేద మింతయు లేక
విరివిగా మశకమ్ము కరచునయ్య

తొండ మాశుగమ్ముగ చేర్చి తోలు గుచ్చి
రుధిర మాస్వాదనము జేయు మధురముగను!
అట్టిదోమల సాధ్యమా? అంతమగుట
ఎందరెందరు గద్దెల నెక్కిరేని!!

## తొలకరి

హలో హలో హలో యటంచు యాశతోడ తొల్కరిన్
కలల్ నిజమ్ము గాగ పడ్డ కష్టముల్ ఫలింపగా
హలమ్ము బట్టి రైతులంత హాయిగాను దున్నగా
జలమ్ముకోరుకొంచు జేతు సర్వసేవలన్ వడిన్

## తలిదండ్రులు

ప్రేమను కనిపెంచుచు,నా
క్షేమమె సతమెంచు ముద్దు చేసెడి వారల్
నా మాతా పితరులు శ్రీ
కామేశ్వరి సోమయాజి ఘనుల స్మరింతున్

## గురువు

ఎప్పటి కప్పుడు నాకును
తప్పొప్పులు బోధ చేయు తాతయె గురువౌ
కుప్పిలిలో జన్మించిన
యిప్పటి కవియైన పార్వతీశా! ప్రణతుల్ !!

## కుప్పిలి ప్రయాణం

ఉప్పుని కొబ్బరి బోండాల్
కప్పులతో కడుపు నిండ కాఫీ టీలన్
దప్పిక తీరగ త్రాగుచు
కుప్పిలి లో గంటి రామ కుప్పేశ్వరులన్!

## శునకం

దొంగల భయమూ యుండదు
హంగయె శునకాల పెంపు ఆహా భువిలో
ముంగిది యరవదు, శునకపు
సంఘంలో చేరి నన్ను సతమత పరిచెన్

## శివుడు

భువములన్నియు గావగ
నవలీలగ విషము మ్రింగి యాపద తీర్చెన్
భవభయ హర! సాంబ సదా
శివునకు! శ్రీశైల పతికి! శిరసా ప్రణతుల్!!

## సూక్తి

ధనమది యెంతయు గల్గిన!
పణమిచ్చిన పనులు జరుగు బలమెంతున్నన్!
ఘనమేమియు గాదిప్పుడు
మనలేడిల చదువు లేక మనుజుడు నిజమౌ!

## నీటి యెద్దడి:

అంబరంబున కేగిపోవగ నావిరై నదులన్నియున్
వెంబడించెను నీటి ఎద్దడి వేగవేగమె వాడలం
దంబుధీ జలముప్పు నీరయె నన్నమే కఱవాయెనో
సాంబ శంకర! గంగ వీడుము సర్వలోక శుభంకరా!

## పదసాహిత్య పరిషత్

పదసాహిత్య పరిషతను
సదనమునన్ నిలిపి తెలుగు సాహిత్యమణిన్
పదిలముగ కొల్చు చుండిన
సుదతీ ! నతులివె! ప్రమీల! శోభా మూర్తీ!!

## అవధాన రసజ్ఞ ప్రేక్షకాళి

ఇచ్ఛన్ సాహిత్యముపై
స్వచ్ఛముగా చేరికొనిన సరసజ్ఞులకున్
స్వేచ్ఛగ ప్రశ్నల వేసెడు
పృచ్ఛక బృందమ్మునకివియే వేవేలనతుల్!!

## భువన విజయ రూపకం - ధూర్జటి పాత్ర ధారణతో చెప్పిన

# శ్రీ అమ్మవారి దశపాదోత్పలమాలిక

చ॥ అనిశము నమ్మనెంచి, వినయమ్మున సేవలొనర్చి, మన్మనో
వనరుహ దేవళమ్మున ప్రభామయి పాదములుంచి, భక్తి సం
జనిత మరందవాహినుల సంతతమర్చన జేసి నిష్ఠతో-
దనిసెడు వాడనేని! 'కవితాశుగలక్ష్మి' వరించు గావుతన్!!

## మాలిక

ఉ॥ శీతమయూఖ మౌళికి! ప్రచేతన చంద్ర - విభాకర ద్యుతి
ద్యోతక నేత్రయుగ్మ మహితోత్కట చిన్మయ కేళికిన్! మహా
పాతకనాశ పాణికిని! పండిత షండ వరప్రసాదికిన్!
నూతన భావనాస్ఫురణనొందగ కారణభూతమౌ కృపా
జ్యోతికి! విశ్వనాథముఖశోభిత దివ్యతృతీయ నేత్ర సం
భూత నితాంతశాంత నవమోహినికిన్! జగదేకవంద్యయౌ
నాతికి! భక్త యోగిజన నైక జపామృతపాన మోదికిన్!
శ్వేతనగాత్మజా పద వశీకరణాద్భుత విశ్వకోటికిన్ !
ఖ్యాతికరైక మానసమహాంబుధి! నీకిదె ధూర్జటీశ్వరీ...
చేతులు మోడ్చెదన్! కలుగుజేయగ మాటల కల్మి చెల్మలన్!!

# వీర రసం – కవి వీరులు

## (ప్రసన్న భారతి కవితా సదస్సు)

శ్రీరాముండె మదీయ మానససుధా శ్రీ హర్మ్యమున్ నిల్చి తా
నా రుద్రాదులకైన పల్క జటిలంబౌ స్వీయ చారిత్రమున్
పూరించెన్ ఘనదివ్య భాగవతమున్! మోక్షప్రదాధ్వంబు; సే
జేరన్ దాని జనేశ్వరాధములకున్ చిక్కించి ,తద్ధర్మరా
ట్కారాగారమ టన్న పోతనతిరస్కారంబు సేసెన్నెదన్
వీరంబంచును; కాదొకో! తెలుపుడీ! విద్వద్వీర విద్యానిధుల్!!

నానాభీషణ భండనంబులను సైన్యాధ్యక్షుడై దక్షుడై,
సేనా నిర్వహణంబొనర్చుచు చమూశ్రీధుర్యుడై, మంత్రియై,
వేనోళ్ళన్  నతులందె తిక్కన! మహావీరుండుగా, నెన్నగా
ధ్యానక్రీడ పదేను పర్వరచనా ధైర్యంబు సామాన్యమే?

సంస్కృత,ప్రాకృత ,శౌరసేని ముఖ్య
భాషాపరిజ్ఞాన వాఙ్మి యతడు!
అవధులు లేనట్టి యతులిత యీశ్వరా
ర్చన కళాశీలత్వ వనధియతడు!
వీనుల విందుగా విఖ్యాతి గాంచిన
సీసపద్యరచనా శిల్పి యతడు!
శృంగార పుష్పాల భృంగమ్ముగా సర్వ
రసముల పోషించు రసికుడతడు!!
భువిని గాకను కవులకు దివిని గూడ
గుండియల్ దిగ్గురనజేయు పండితుండు!
నెవడటన్నను శ్రీనాథ కవివరుండు!
వీరుడతనికి యెవరీడు? విశ్వమందు!!

# కంద గర్జనమ్

(తెలుగు ఎం.ఏ. లో చేరినపుడు ఆంధ్ర విశ్వకళాపరిషత్ లో ర్యాగింగ్
చేసినందుకు వెలువడిన ఆవేదన)

తెలుగు పెలదిని నడుమనిడి
వలువల నిలబడ కరనఖ పస జెరచగ!హా
కిలకిల నగియెడు కురుసుతు
లలఘు పదకమలముల యెడనలరగ సములే?

తెలుగమ్మను చీల్చి తిసెడి
పులుగులకిది యాకరమ్ము ! పుణ్యస్థలినాన్!!
కలగని సేరక జేరితి
విలవిలలాడదె? తెలుంగు పేల్చిచెరలో!!

పూర్వులు మిమ్ముల జేయు,న
పూర్వము ర్యాగింగు యనెడు బుద్ధి విహీనుల్!
గర్వముతో వర్తిల్లగ
పర్వదె యపయశము దిశల?ప్రల్లదులనగా!!

రవిజేరగ యత్నించుట,
భువి లోపొరలందు మర్మముంగనుగొనుటన్
చవిజూచుట గరళంబును,
కవి హృది నొప్పించెడు గుణగణములు దగునే?

తల్లీ క్షమించు వీరిని
యెల్లరు నినుదెలియ గలుగు నికసైన మునున్!!
కల్లాకపటమునెరుగని
పిల్లలుగా తెలుగు మూర్తి! విస్తృత కీర్తీ!!

## ఆచార్య వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి గారు

ఆచార్య సార్వభౌమా
గోచర సాహిత్య జలధి కోమల హృదయా!
వాచస్పతి ప్రతిరూపా
నీ చరణాబ్జముల నేను నిలిపెద మదిలో

## ఆచార్య కోలపెన్ను మలయవాసిని గారు

తెలుగు భాషను వన్నెకెక్కగ తీర్చి శిష్యులనేకులన్
పెలయ జేసిన ధీ విశారద పేరు సాటిగ లేరనన్
నలరు వేదిక పైన కూర్చొని నమ్మ దీపెన లీయవే
మలయవాసిని మంజు భాషిణి మాతరో ప్రణమిల్లెదన్

## విశాఖ సాహితి అవధానంలో...

గురు పూర్ణిమ తిథి తోడను
గురు వారము కలసి వచ్చె: గురువుల నడుమన్
వరలుచు నే నవధానము
సరసముగా చేయనుంటి సంసిద్ధుడనై!

పిన్నను మీయందరిలో
పిన్నను పాండిత్యమందుపెద్దలు మీరల్
ఎన్నకుడీ దోషంబుల
నన్నున్ దీవింపుడయ్య నతులొనరింతున్!

# విజయ దశమి

అరుణ కరములందు నలరు పాశాంకుశ
పుష్పబాణ చాపములను గూడి
అష్టసిద్ధులమర అబ్జాసనము పైని
పెలయు లలిత చరణములను దలతు!!

అవనిన్ భక్తజనంబు కొల్చెదరు నిన్నారాధ్యదైవంబుగా
నవరాత్రంబుల దివ్యరూపములతో నానా విధానంబులన్
శివకామేశ్వర రాణిపై శుభములన్ చేకూర్చు నిన్ కొల్చెదన్
భవబాంధవ్య వినాశినీ! భవసతీ! భక్తాళిపాలింపవే!!

తొమ్మిది భక్తిమార్గముల, తొమ్మిదిరోజుల నేకదీక్షగా
అమ్మ పదమ్ములన్ కొలువ నందరె? మోక్ష పథమ్ము నందరున్
సమ్మద దాయనిన్ నిలిపి సద్గతి సేవలమన్మనోంబు జా
తమ్మున సేయుదున్ సతము తన్మయ మొందుచు నిష్టసిద్ధికిన్!!

## పరీక్షా సమయము: బహుమతి పొందిన పద్యాలు:

సీ: స్వగృహమ్ము విడి పరీక్షా కేంద్రమును జేరు
నంతవరకు సెద నాత్రపడుచు,
ప్రశ్నలపత్రమ్ము వడి చేబడువరకు
చిరుకంపమున మేను చెమ్మగిలుచు,
పూని ప్రశ్నల సమాధానమ్ము వ్రాసినన్
తప్పొప్పు తెలియక తల్లడిలుచు,
తోటి విద్యార్థులతో మాటలాడంగ
తడబడి, మారాడ బిడియపడుచు,

దినదినంబున సెడద సుస్థిరతలేక
కొందరుందురు; కొందరు కోర్కె గనక
వేచియుండిన! ఫలితము ల్వెలువడంగ
నుబ్బు కొందరు! నింకొంద రుస్సు రనును!!

## వసతంము

భారతీయ విద్యా కేంద్ర ప్రాంగణమున
తెలుగు పులుగుల, కోకిలమ్ములనుగూడి
సర్వజిన్నామవత్సర పర్వమునకు
పలుకు చుంటిని హార్దిక స్వాగతమ్ము

కుహూకుహూకుహూ యటన్న కోకిలమ్మ గానమున్
మహీజములు ల్చిగిర్చి ఘుంఘుమ ల్జగాన బర్వగా
బహూకరించు సంపదల్ ప్రభాప్రపూర్ణమౌగతిన్
అహో వసంత శోభ యన్న నాదియౌ నుగాదియౌ!!

శిశిరంపు మహిమచే జీర్ణ పత్రముడుల్లి
చిమ్ముసెత్తురు వోలె చివురులెత్త!
లేలేత పచ్చల రేకులద్దినయట్లు
మారాకుతొడిగిన మాకులలర!
పరతెంచు ఘుమఘుమల్ పరచిన చందాన
పుప్పొళ్ళ సెగజిమ్ము పూలు తనర!
మానవాభ్యుదయంపు మంగళ నాదయై
రహిమించు శుక, పిక రావమొప్ప!

పుడమి తనువెల్ల పుష్పించి, పులకరించు
భాతి, సంతోష భరితమై పరిఢవిల్ల
వచ్చె ఋతురాణి! సర్వ సంపదల శ్రేణి!
సంతతామోద మోది! వసంత లక్ష్మి!

రాజు రాజుగ, సౌరి మంత్రిగ రాజ్యమేలెడుకాలమున్
సాజమౌ గతి, పాలనంబును సాగ చేయగ సెంచెదన్
తా జనింపగ సౌఖ్యముల్ మఱి ధర్మదిగ్విజయమ్ముకై
మోజుతోడుత నీ యుగాదికి మోకరిల్లెద నీతరిన్!!

# తెలుగు భాషాదినోత్సవం

అచ్చుహల్లుల నేర్వ నావలింతలుబుట్టు
ఏబీ ల సీడీ ల సెత్తి బలుకు,
తెలుగు పద్యమటన్న తేళ్ళు జెర్రులు ప్రాకు
పాపు సాంగులతోడ పరవశించు,
పంచగట్టుట యన్న పరమ ఛాందసమంచు
గొట్టాల కాళ్ళుంచు గొప్ప యనుచు
నీతి కథల భారతేతిహాసము వీడి
పాశ్చాత్య గ్రంథాల బ్రస్తుతించు

తెలుగు తేజమ్ము నికనైన తెలియరండు
మమ్మి డాడి యన్ మాటల మరచిపొండు
అమ్మ నాన్నల అనురాగమందుకొండు
మేలు యీ క్షణ మాదిగా మేలుకొండు!

తెలుగున పలుకుటె నిత్యము
తెలుగు ప్రజా ధర్మమనుచు తెలియంగ వలెన్!
పెలయింపజేసి పెలుగుల
తెలుగమ్మను పల్లకి పయి త్రిప్పగ వలయున్!!

నన్నపార్యుని నీడ నవ్యప్రయోగాల
ప్రథమంబుగా నక్షరముల దిద్ది,
తిక్క నాత్మజలైన దివ్య కావ్యములందు
నద్భుత నాటకీయతనుసేర్చి,
ఎర్రనాఖ్యు కవనమీక్షించి సొగసైన
సూక్తి వైచిత్రితో శోభ మీరి
హృద్రమ్య శ్రీనాథ భద్రమౌ ఖండాల
ఖండ ఖండములందు ఖ్యాతి గాంచి,

వ్యాస ముఖ్యుల శ్లోకప్రభావమెరిగి,
బమ్మెరాన్వయ పదముల భక్తి తెలిసి,
యొంచి చూడగ మన భాష నంచితముగ-
సాహితీ రసాంబుధిగ సాక్షాత్కరించు!!

# పద్య సన్మాన పత్రావళి

## శ్రీ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి

గారికి అద్వైతభాస్కర బిరుదప్రదాన మహోత్సవంలో సమర్పించినది.

సంస్కృతాంధ్ర ద్విభాషైక సార్వభౌమ!
అలరు మద్దులపల్లి వంశాబ్ధి సోమ!
శ్రీల నొసగు దత్తాత్రేయు స్నిగ్ధనామ!
సునుతి అద్వైత భాస్కరా! సుగుణధామ!

• • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • • •

## శుభప్రదం

(శుభప్రదం చిత్ర విజయోత్సవంలో శ్రీ కె. విశ్వనాథ్
గారికి సమర్పించినది.)

సంగీత మాద్యమై సాహిత్య వేద్యమై
సంవృత సంస్కృతీ సారమనగ
భక్తితత్త్వ, మృదూక్త, భాషణోల్లసిత, క
థా కథన సృజనా త్మకత వెలుగ!
విద్యాలయంబుల విలయ కృత్యంబుల
రూపుమాపెడు, బృహద్వ్యాపకముగ!
యువ విశ్వ దౌష్ట్యమ్ము నవనీ స్థలంబునం
దామూలముగద్రుంచ నాశయముగ!!

విశ్వనాథ విలాస సంవిత్పథమ్ము!
దృశ్య కావ్యమ్ము! యువలకు దేవళమ్ము!
ప్రస్తుత స్థితికెంత నావశ్యకమ్ము!
భావికిడు మేలు! జయము! శుభప్రదమ్ము!!

## తెలుగు వేదం పుస్తకా విష్కరణ

(శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గారికి సమర్పించినది)

నవవిధభక్తి మార్గ రచనన్ విలసన్నవ శైవ చిత్త సం
భవపద మాధురీమహిమమందగజేసి, జానాళికెంతయున్
కవన సువర్ణశైలఛవి గానగ జేసిన రామలింగ ! స
త్కవివి! క గ్రంధకర్తవయి కాంచుమితోధికకావ్యసంపదన్!

తెలుగును వేదంబగ మన
తెలుగుప్రజలకెల్లరకును తెలుపుచునుండెన్
ఇల నభినవ పారాశర!
తులతూగెదవీవు నిజ మతులకీర్తి ధరన్!!

# పద్మశ్రీ యార్లగడ్డ

(ద్రౌపది కృతికి – పద్యప్రతి )

రాజకీయ దురంధరా! యంచు కీర్తింతు
నధ్యాపకేంద్రుండపైన నిన్ను!
జాతీయ భాషకై జన్మమెత్తితి వయ్య
పలుగ్రంథ కర్తృత్వ భాగ్యమమర!
తెలుగు భాషను కృతు ల్వెలయింప జేసెను
మాతృమూర్తిని యభిమాన మొప్ప!
ఆంధ్ర దేశమునందు నరుదగున్ – మీ సరి!
శ్రీయార్ల గడ్డ లక్ష్మీ ప్రసాద!

వాదభేదమ్ము లంటని వాగ్వికాస!
చిత్ర భాషాను వాదాల చిద్విలాస!
కదలి కేంద్రమ్ము నిడి పురస్కారమిపుడు –
చరిత పుటలను మీపేరు వరల జేసె!!

కాంచగను పురస్కార – వి
రించీ ! విరచించి దివ్యకృష్ణ చరిత్రన్
సంచలనము సృష్టించితి
వంచిత రచనా విశేష వైవిధ్యమునన్!!

నవనీతము మానసమై
యవనీతల మంత కీర్తి నందితి వయ్యా!
కవనావనదక్షుడవౌ
భవదీయానన్య కృషికి భద్రంబునగున్!

ప్రాంచద్భూషణ సత్కవిత్వ రచనారామోద్భవ శ్రీల ! ప్రా
పంచైక ప్రముఖత్వతత్త్వఖనియై! ప్రజ్ఞా ధనాగారమై!
కించి త్కోమల వర్ణ నానుసర ణాకీర్ణంబునై! మానినిన్!
పాంచాలిన్! నవలా శిరోమణిగసెన్ ! ప్రాసాదవర్యానమో!!

# రమణీయ కళాశాల

శ్రీ కృష్ణా కాలేజీ
ఆకరమయె సకల కళలకభ్యున్నతిగా!
రాకేందు బింబమట్లుగ
మాకిడెను పునాదినిద్ది మరువగ తరమా!

సమర్థులై న, సద్వివేక, సద్వరేణ్య పాలనన్
సమీక్షణా పథమ్ము నందు సాగుచుండె నీరథం
బ మోఘమో కళాగృహంబుసైన కృష్ణ నీకివే
నమస్సులందుకొమ్ము మా మనస్సులన్ని మాలగా!!

వాసిరెడ్డి వారి వాసికి చిహ్నమౌ
కల్పవృక్ష మిద్ది, కాంచితేని
మూడు వత్సరముల ముచ్చటౌ విరులౌదు
మేము, ధన్యులైతిమిచట జేరి!!

అడుగగంగ వరముల నలవోకగా నిచ్చు
"దుర్గాప్రసాదు"డే మార్గదర్శి,
కఠిన విజ్ఞానమ్ము కడు రమ్యముగ దెల్పు
నూతనమ్ముగ మా "సునీత" మూర్తి,
అలరంగ మాతోడ నాడుతూ పాడుతూ
"శుభ" ప్రయోగాలలో శోభ గూర్చు,
ఒక్కొక్క విద్యార్థి, యొక విధాతాస్త్రమై
మారంగ మీరలే మాకు స్ఫూర్తి,

వారవారమ్మునకునొక సెమినారు తోడ
బుద్ధి వికసించగా నభివృద్ధి పొందు
మాదు మైక్రోబయాలజీ మాన్య మౌను
లేదు దీనికి సాటియు, లేదు పోటి

శ్రమతో, సహనముతో మము
సుమములుగా తీర్చి దిద్ది, శోభిల్లంగా
రమణీయ పథము జూపిరి
తమ ఋణమును తీర్చుకొనగ తరమా మాకున్ !!

# బంగారు మీగడ

(శ్రీమీగడ రామలింగస్వామి గారు)

తెలుగు వెలుగుజిలుగులతో
వెలకట్టగలేని పద్యవిద్యాపటిమం
బిల పంచుచున్న స్వామికి,
పలికెద నభివాదములను పద్యములగతిన్!!

నాటక చక్రవర్తి మది నందియవార్డుల మందిరమ్మెయౌ
కోటి నమస్సులంగొనుము కోవిద మీగడ రామలింగ, యే
పాఠము జెప్పినన్ మరియు పద్యము వల్కెడు శైలియందునన్
సాటిక లేరనన్ నిజము స్వర్ణకిరీటపు ధారి మీకిలన్!!

సురపతిమీద నైన మరి సూటిగ పూచిక పుల్లపైననో
వరుసగ పద్యముల్ విసురు వాగ్రసధారసుధోరణీధరుల్
తిరుపతి వేంకటేశ కవిధీరుల తీరును తేటతెల్లమౌ
వరవడి దెల్పినట్టి గురువర్యులు మీగడకున్ ప్రణామముల్!!

మీగడ లో మాధుర్యము
బాగుగ చవిజూచి ప్రగతి పథమట్లుగ నా
రాగస్వర గమనములో
సాగన్ వలె యువత విజయసంప్రాప్తికినై!!

నీరజమంటిదౌ కరము నీదగుటొప్పును మీగడార్య! యే
గౌరిని కొల్చెనో పసిడి కంకణమై యట చేర్చినిల్చె, త
త్కారణమేమియైన శుభకార్యమిదౌనిక పండితోత్తమా!!
ధీరుత పద్యమందుకొని దీవెనలిమ్మయ బాల వాణి కిన్!!!

# సమ్మాన పంచరత్నావళి

(కృష్ణా కళాశాల – జంతుశాస్త్ర అధ్యాపకులు శ్రీ చాగల మర్రి గోపాల స్వామి గారి పదవీవిరమణ సందర్భంగా)

మీపై యభిమానముతో
రూపించితిమిట్లు శిష్యలోకంబొకటై
శ్రీపతి "చాగలమర్రి
గోపాలస్వామి" నామ గురుకుల సోమా

ఏనాడిచ్చట కాలు మోపితివయా కృష్ణాకళాశాలలో
నా నాడాదిగ జంతుశాస్త్రరవిపై యత్యంతమౌ శోభయే
నానావత్సర కాలమీ గుడిని నిండన్ నీవెగా కారణం
బౌనౌనౌను మహాశయా! గురువరా! అధ్యాపకేంద్రా! నతుల్

జంతుశాస్త్రమందు నున్న సారమెల్ల దెల్పుగా
నింతకాలమున్ శ్రమించి తీకళా గృహమ్మునన్
చింతలేక ముందు ముందు జీవితమ్మునందు వి
శ్రాంతి నొంది సాగుమయ్య శ్రావ్య కంఠభూషణా!

అంధః ప్రక్రియ నున్న మా మతుల దివ్యంబైన సైఘుంటికా
గ్రంథంబై, యనుమాన భూతములనే ఖండించి, విజ్ఞాన సం
బంధంబౌ విషయంబులన్ తెలుపుచున్, మాన్యుండవై,మమ్ము సౌ
గంధంబుల్ విరజిమ్ము సూనములనంగా జేసితే స్వామిపై!

అవ్యయంబగు కీర్తిమంతుడవైతివే గురుపుంగవా
నవ్యరీతిని విద్యనేర్పుచు, నన్ను బోలిన వారికిన్
భవ్య జీవన మందజేసిన బంధువా! గుణసింధువా!
కావ్యమంకిత మిచ్చుచుంటిని గైకొనంగను వేడెదన్!!

# రమణీయము

(కృష్ణా కళాశాల – జంతుశాస్త్ర అధ్యాపకులు శ్రీ గండేపల్లి వెంకట
రమణ గారి పదవీవిరమణ సందర్భంగా)

నిముషం బారవి యంశజేరిభువి గండేపల్లి వంశంబునన్
సమయ స్ఫూర్తి నిధిత్వ మూర్తి యనగా జన్మించె నీరీతిగా
రమణారావను నామరూపములతో రమ్య ప్రభాపూర్ణమై
నమహోయంచును వేయిగొంతులనిదే నామాటలన్ పల్కుదున్

మాతృత్వ మన్న మాటకు
నౌతి య్యందనమును నరసమ్మయె తెలిసెన్
మాతయి నీకును! గురువర
ఆ తల్లియె నీదు మనము ననిశము నిండున్!!

రక్షణ గూర్చుచు రమణుడు
నక్షర జ్ఞానమ్ము నేర్పి యాప్యాయతతో!
శిక్షనన్ నీ తండ్రిగ
వృక్షమువలె నీడ నిచ్చె, నిది మరువకుమా!!

వెంకట రాజ్యలక్ష్మి సతి వేలునుబట్టి వివాహమాడి, న
వ్యాంకము నందు జొచ్చి, పురుషార్థములన్ నెరవేర్చనెంచి, నీ
వింక కుటుంబ బాధ్యతల నెంతయు మోయుచు ధర్మబద్ధతన్
బింకముతోడ సాగుచు వివేకిగ జీవపయోధి నీదితే!!

బాధ్యతలపంచుకొనుటను
సాధ్యము సంతోషమనెడు సన్మార్గమ్మె
మాధ్యమమని మది నెంచుచు
నధ్యాపకవృత్తి యందు నలరితి వయ్యా!

# సన్మాన పత్రము

(కృష్ణా కళాశాల - హిందీ భాషాధ్యాపకులు శ్రీ చందక సత్యనారాయణ గారి పదవీవిరమణ సందర్భంగా)

భూమి భారతి దాస్య విముక్తి బొంది
మూడు సంవత్సరమ్ములు ముగియు నుండ
విజయ నగరమ్మునందున వెలసితీవు
సత్యనారాయణుండపై సార్థకముగ

చందక వంశమందు నవచంద్ర మహాంశు సమూహశోభతో
నందరు మెచ్చగా కలిగి అప్పలస్వామికి పాపయమ్మ కున్
సుందర నామ రూపధర! సుస్థిర కీర్తి దురంధరార్య! పే
వందన మాచరించెదప్రభాకర! శిష్యులం బ్రోచు గుర్వరా!!

ఆంధ్రవిద్యాలయమందు హిందీ భాష
నందు సెమ్మేజేసి అలరురీతి,
సాహిత్యరత్న భాషా ప్రవీణ మరి ప్ర
చారకు మొదలైన చదువులంది,
భారతజాతీయ భాషనే తల్లిగా
మదిసెంచిసేవించు మమత తోడ
జామి హైస్కూలులో శ్రమజేసి తొలుత ఉ
పాధ్యాయ వృత్తిలో పాదమిడిరి
కనగ కనకాభిషేకాల కంటె మించు
గౌరవమ్మున సన్మానఖ్యాతి గాంచి,
సౌమ్య తత్త్వ పటుత్వమే శైలి యనగ
శిష్య లోకమ్మునకు మేలు జేసినారు!!

# హితునకు హితవు

(మిత్రుడు, డిగ్రీలో సహాధ్యాయి – అన్నంరాజు ఆదిత్య చదువుపూర్తి చేసుకొని ఉద్యోగం కోసం బెంగుళూరు వెళుతున్నప్పుడు రాసినది)

తే.గీ॥ చదువు పూర్తయి, బాధ్యతా సదనమందు
అడుగు పెట్టెచు నుద్యోగ మనెడు చోటఁ
నిత్య భద్రత పాటించు నియతి తోడ
దివ్య తేజస్వి, మరువకాదిత్య సఖుడ!!

తే.గీ॥ ఆంధ్రమును వీడి కర్నాటకరుగు చుంటి,
వంత మాత్రాన ఉద్యోగ చింతనన్, క
వచములౌ తల్లిదండ్రుల, నచల కీర్తి
తెలుగు మూర్తిని మరువకాదిత్య సఖుడ!!

తే.గీ॥ పెద్దలందున కూరిమి, పేర్మి వలయు!
పిన్నలందభిమానము, ప్రేమ వలయు!
తోటి వారిని నొప్పించు త్రోవ వలదు
దివ్య తేజస్వి, మరువకాదిత్య సఖుడ!!

తే.గీ॥ ఒడలు వేరైన ప్రాణమ్ము లొకటె యనఁగ
తోడు,నీడగ సతము సంతోషమలర,
నింతకాలమ్ము చెలగిన స్నేహితులను,
నిత్యమును నన్ను! మరువకాదిత్య సఖుడ!!

11 - 07 - 08.

# సన్మాన పత్రము
## (మాతామహి రాంభట్ల సుబ్బలక్ష్మి గారి పదవీవిరమణ)

కంll శ్రీకరమగు పుణ్యక్షితి,
నాకసమారూఢకీర్తి, నాగావళితో
నాకీర్ణమైన తీరము
శ్రీకాకుళ పురము, పల్లెసీమల సిరియౌ!!

కంll కాకుత్స్థ వంశతిలకున
కాకరమైయున్న గ్రామ, మార్యానాథున్
శ్రీకుప్పేశ్వరుడనుచును
మేకొను ఘనదివ్యధామమే! కుప్పిలియౌ!!

ఉll ద్రావిడ గేహ మందు, కవితాకుసుమంబులతో సరస్వతిన్
సేవలఁ గొల్చుచున్, జనుల శ్రీకర వైద్యముతోడ సాకుచున్
జీవన యానమున్ నెరపు, శ్రీరఘునందను భక్తవజ్రి యౌ!
పావన వేంకటార్యునకు పావనిపై కడు మోదమొప్పగా!!

ఆ.వెll కన "విరోధి" వర్షమున గాత్రమునుదాల్చి,
బద్ధశత్రువునకు బంధువౌచు;
"మార్గశీర్ష"మందు "మా" యనన్ ప్రభవించె,
"సూర్యకాంతమణి" సుశోభయనగ!

ఉ॥ అర్థము నామధేయము, యదార్థము భాషణశైలిగాగ, న
న్వర్థకృతమ్ములందెదిగి, వాసినిగాంచి, మహోన్నతత్వమం
దర్థయుతమ్ముగా గడిపె "నమ్మకునమ్మ" తదేక దీక్షగా
నర్థశతాబ్దకాలమునకష్టవసంతములామనీప్రభన్!!

ఉ॥ నన్నయ తా నరేంద్రు వలనన్! మఱి తిక్కన మన్మసిద్ధిచే!
సెన్నగ ప్రోలయాఖ్యుఁగడ సెట్టిన! భారతమున్ రచించె; పో
తన్నయు రామచంద్రుఁ గృపనానెను భాగవతమ్ము!; కీర్తి సం
పన్నుడఁజేసితీవు నను, వ్రాయుమటంచును "వేంకటీయమున్"!!

శా॥ విద్యాబుద్ధులమేటి,విజ్ఞతఁగనన్ వేరెవ్వరున్ సాటిలే
రుద్యోగమ్మున సూటిగాఁ జను సహోద్యోగుల్ నినున్ మెచ్చగా
సద్యస్ఫూర్తి ప్రపూర్ణ, సద్గుణ నిధీ,సత్కీర్తివార్ధీ! మహో
రథ్యన్ యానముఁజేసితీవు, మణిపై "రాంభట్లవంశంబునన్"!

శా॥ విశ్రామంబిసుమంతలేక నిరతంబేకాగ్రతన్, శుద్ధతన్
అశ్రాంతశ్రమఁజేసితీవు కనగానత్యంతభక్తిన్! పయిన్
విశ్రాంతిన్ తగఁ గొంటివమ్మ!మనుమా! వేవేల వర్షంబులున్
విశ్రాంతిన్ దరిఁజేరనీక మదిలో వెంకన్ననే నిల్పుచున్!!

తేది: ***11-08-2008.***

## 'పండిత' నేమాని రామజోగి సన్యాసిరావు గారి

# అధ్యాత్మ రామాయణము

శా॥ 'వాగర్థా:'యను కాళిదాస వచనంబారంభ వాక్యంబుగా
మైగూర్చెన్ జగదాదివంద్యులను సంభావించుచున్ నిత్యమున్
వాగర్థంపు లతాంతసేవనమున్ వర్ధిల్లజ్ఞానంబు, యా
'జోగి'న్, యోగనిధానభోగిని ఘనస్తోత్రంబులంగొల్చెదన్!!

శా॥ వల్మీకోద్భవ, బాదరాయణ కృత ప్రారంభకావ్య ప్రభన్
జెల్మింజేకొని, యాత్మతత్త్వరస సంశీలామృతాంభోనిధిన్
తాల్మిందెన్నుగ విస్తరించి, యనుసంధానించి సద్వారధిన్
కల్మింగొంటివి పండితోత్తములచే కావ్యప్రశంసాగతిన్!!

సీ॥ అధ్యాత్మ రామాయణాబ్ధి మధనప్రౌఢ,
వ్యాపార చింతనా పారగుండు,
ఆనందమయి చరణాంభోజ సేవనా,
గత సంతసాతి భక్త్యానురక్తు,
డనిశమ్ము శివభక్తినలరారు 'సన్యాసి',
వెలయించె శ్రీరామ విభవ మిటుల
పిల్చి దీవెనలిడెన్ పీఠాధీపతులెల్ల,
పద్యకావ్యప్రౌఢి పరిఢవిల్ల

తే.గీ॥ మౌనులకునేనియు నభేద్యమైన యట్టి,
వేద విజ్ఞానమును త్రచ్చి విదితపరచె
యలతిపదముల పద్యమ్ములల్లి ప్రజకు!!;
నతులు 'పండిత' వర్య 'సన్యాసి' రాయ!

కం॥ బంధకవిత విలసిల్ల, ని,
బంధనలన్ 'చిత్రకవిత' భాసిల, విద్వ
ద్గంధంబే ఛందంబన,
సంధిల్లగ జేసె రామ చరితన్! ఘనతన్!

కం॥ నే మాని యొరల కిచ్చుట,
యే మాకున్నట్టి చిత్తవృత్తిగ దెలిపే
'నేమాని రామజోగికి',
నేమిత్తును దాచుకొందు హృదయమునందున్!!

# ప్రశంసా పద్యములు

## ఆశీస్సహస్రమ్

పరమాన్నంబులు పద్యపాదములు కావా!  వట్టిమాటల్! పర
స్పరమాన్యంబలు భావగణ్యములు కావా! ఛందము ల్బందముల్
సరిగా కూర్చి, సమంబుగా నడుపు చాతుర్యమున్ – పార్వతీ
శ్వర శర్మా!  బుధులొప్ప జూపితివి ని న్వాగ్దేవి దీవించుతన్!!

– మహా సహస్రావధాని
గరికిపాటి నరసింహారావు
హైదరాబాదు.

## అభినందన

చిరుతవయసులో సాహిత్య పరత గలిగి!
హేల నష్టావధానమ్ము నిట్టె చేయు
సాగు, రాంభట్ల పార్వతీశ్వరుని బ్రోచు
పార్వతీపతి నూరేండ్లు వైభవముగ !!

కొంపెల్ల వేంకట రామశాస్త్రి
కొవ్వూరు.

## జైవాతృకా! జయమ్

తరమే పాండితి సంస్కృతాంధ్రములలో దక్కించుకొంటల్, పయిన్
సరసత్వమ్ము ఘటిల్ల సత్కవన పైసారధ్యముం గొంట బా
పురె! యాపై నవధానముల్ జరుపుటల్ పుణ్యాత్ములా పార్వతీ
శ్వర శర్మా! యవియెల్ల దక్కినవి వత్సా! నీకు దీర్ఘాయువౌ !!

పాలకడలియే రాంభట్ల వంగడమ్ము
అంద జన్మించి నిత్యమ్ము నచ్చమైన
పల్కు వెన్నెలల్ కురియు జైవాతృకుడవు
పార్వతీశ్వర శర్మ ! శుభంబు మీకు!!

– గురు సహస్రావధాని,
డా॥ కడిమిళ్ళ వరప్రసాద్
నరసాపురం – 924 78 79 606.

## పండితాశీర్వచనమ్

చదువులలో రాణించుచు
పదుగురిలో కీర్తిగనుచు వాగ్దేవిని స
మ్మదమున గొల్చుచు బాగుగ
నెదుగుము రాంభట్ల పార్వతీశ్వర శర్మా!

అంభోజాసన భామినీ చరణపుల్లాంభోజ సేవారతిన్
రాంభాట్లాన్వ యు పార్వాతీశ్వర కవీ! రమ్యావధానక్రియా
రంభంబుం బొనరించినాడవు! బుధ వ్రాతంబు నిన్మెచ్చగా!
జృంభింపన్వలె ముందు! నీవు సభల న్సింహార్భకంబుంబలెన్!!

– అష్టావధాని "పండిత" సేమాని రామజోగి సన్యాసిరావు,
విశాఖపట్నం – 9440 233 175.

## కందాభినందన

ఎట్టైన్లైనా అవధానపు
మెట్లెక్కగ తిరుపతి గతి, మీ సములెవరి
ప్పట్లో? అవధానీ! రాం
భట్లా! మాట్లాడునేమొ? వాణియె యిట్లా!!

అష్టావధాని **మరుమామిళ్ళ దత్తాత్రేయ శర్మ,**
హైదరాబాద్ – 9441039146.

## దీవెన

రాంభట్ల పార్వతీశా!
పుంభావ సరస్వతీ! సముజ్వల ధారా
సంభూతామృత కవన వి
జృంభణ మిముగాచు గాక! శ్రీవాణులోగిన్!!

– అష్టావధాని ముద్దు రాజయ్య,
హైదరాబాద్.

## వర్ధిష్ణువధాని

పలువురు సత్కవి వర్యులు
స లలితమగు కాన్కలిచ్చి సన్నుతులిడగా
పలుకుల చెలి నిను బ్రోవగ
నిల వర్ధిలుమయ్యా! పార్వతీశ్వర సుకవీ!!

– అక్కిరాజు సుందర రామ కృష్ణ
హైదరాబాద్.

# 'అష్టావధాని' రాంభట్ల పార్వతీశ్వర శర్మ.

**తల్లిదండ్రులు :** సూర్యకాంత కామేశ్వరి, లక్ష్మీనరసింహ సోమయాజులు.

**జన్మదినం** : 09 - డిశంబరు - 1988. **జన్మస్థలం** : శ్రీకాకుళం.

❖ పరిశోధక విద్యార్థి **(Pursuing Ph.D)**. ఆంధ్ర విశ్వకళాపరిషత్.

- **యూనివర్సిటీ గ్రాంట్స్‌కమిషన్ జూనియర్ రీసెర్చిఫెలోషిప్** - **నెట్ (J.R.F. - NET)** పరీక్షలో విశ్వవిద్యాలయస్థాయిలో ప్రథమస్థానం.

❖ పి.జి - **ఎం.ఏ. తెలుగు**., ఆంధ్రవిశ్వకళాపరిషత్, విశాఖ.

❖ పి.జి - **ఎం.ఏ. సంస్కృతం**, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

❖ డిగ్రీ - బియస్సీ మైక్రోబయాలజీ, డా॥ వి.యస్. కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మద్దిలపాలెం, విశాఖ.

❖ ఇంటర్మీడియట్ - మెడికల్ లాబ్ టెక్నీషియన్ కోర్సు, ప్రభుత్వ జూ॥ కళాశాల పెందుర్తి, విశాఖ.

❖ పదవ తరగతి - గోపాలపట్నం, జిల్లాపరిషత్ హైస్కూల్, విశాఖ.

❖ **'తెలుగు భాషాపండిత'** అర్హతా పరీక్ష- 2012 లో **రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం** మరియు ఆంధ్రవిశ్వకళా పరిషత్ పరిధిలో **ప్రథమ స్థానం.**

**<u>నిర్వర్తించిన ఉద్యోగములు</u>** :

1. **అధ్యాపకులు** - ప్రెసిడెన్సీ డిగ్రీ కళాశాల (ప్రైవేటు), శివాజీపాలెం, విశాఖ.
2. **ఉపాధ్యాయులు** - వినెక్స్ **-** కోచింగ్‌సెంటర్, ద్వారకానగర్, విశాఖ.
3. **రేడియో జాకీ** (RJ ), ఎఫ్.ఎం రెయిన్‌బో, ఆకాశవాణి, విశాఖపట్నం కేంద్రం.

**అష్టావధానాలు:**

❖ 16వ ఏటనే అవధానాలు ప్రారంభం. ఇప్పటివరకూ రాష్ట్రవ్యాప్తంగా 29 అవధానాలు.

**రచనలు:**

1. శ్రీ రాంభట్ల వేంకటీయము - (ముద్రితం) కీ.శే. డా॥ రాంభట్ల వేంకటరావు (కుప్పిలి డాక్టరు) గారి సంగ్రహ జీవితచరత్ర, లఘుపద్యకావ్యం.

**పత్రికా వ్యాసాలు :**

1. చిత్రకవితా చైత్రకవి - పాల్కురికి - ప్రసంగవ్యాసం
2. నవ్వ్వా... నువ్వెక్కడి దానివి? - స్మైల్‌ప్లీజ్ మాసపత్రిక - మే, 2012.
3. వేణీ సంహారమ్ - కల్పనలు - సంభాషణావైచిత్రి- సుపథ దినపత్రిక - మే,2012.
4. 'మార్గ'దర్శకుడు శ్రీశ్రీ - విజన్ దిన పత్రిక - మే,2012.
5. తెలుగు సాహిత్యంలో చర్చనీయాంశాలు - విజన్ దిన పత్రిక - మే,2012.

**సాహిత్య రూపకాలు - ధరించిన పాత్రలు:**

1. భువన విజయం : ధూర్జటి - జనవరి, 01- 2011, శ్రీలలితాపీఠం, విశాఖ.
2. ప్రాచీన ఆంధ్రకవులు : పాల్కురికి సోమన - ఫిబ్రవరి, 17 - 2011, శ్రీలలితాపీఠం,విశాఖ.
3. భువన విజయం : పింగళిసూరన - మే, 8- 2011, ఉక్కునగరం, స్టీల్‌ప్లాంట్, విశాఖపట్నం.
4. భువన విజయం : పింగళిసూరన - మే, 10- 2011, కళాభారతి, విశాఖపట్నం.
5. దేవీ విజయం (విజయ దశమి సందర్భంగా) : అల్లసాని పెద్దన - అక్టోబర్, 06 - 2011.
6. శతక సరస్వతీ సాహిత్యసౌరభం : మారద వెంకయ్య - ఫిబ్రవరి, 06 - 2012, శ్రీలలితాపీఠం,విశాఖ.

**<u>రేడియో ప్రసారాలు:</u>**

1. అవధానం - వివిధ అంశాలు - ఆకాశవాణి, విశాఖపట్నంకేంద్ర ప్రసారం - 2006.
2. అవధానం - అవగాహన(ఉగాది సం॥గా) - జ్ఞానవాణి ఎఫ్.ఎం - ముఖాముఖి - 2012.

**<u>బహుమతులు : పురస్కారాలు:-</u>**

1. పద్యరచనలో ప్రథమ బహుమతి - స్నేహ - అంతర్ కళాశాలల పోటీలు - 2005
2. 'అవధాని' బిరుదప్రదానం - డా॥వి.యస్.కృష్ణా ప్రభుత్వడిగ్రీ కళాశాల,విశాఖ - 2006.
3. రాష్ట్రస్థాయి పద్యరచన పోటీలలో ప్రథమ బహుమతి- బ్రహ్మకుమారీస్-హైదరాబాద్ - 2006.

**<u>చిరునామా:</u>** **'అష్టావధాని' రాంభట్ల పార్వతీశ్వర శర్మ**

C/O. R . P. శర్మ, డోర్. నెం. 12 - 124,

సత్యానగర్, చినముషిడివాడ, విశాఖపట్నం - 531173.

సెల్ : + 91 9247 85 95 80, + 91 939 3122 394.

**ఇ-మెయిల్** : harithasa_sarma@yahoo.co.in

Website : yuvaavadhani.blogspot.com

Face Book : www.facebook.com\rpsarma.